# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

మంగళవారం 5, సెప్టెంబర్ , 2023 16 పేజీలు


## వైకుంఠ రథాన్ని అందచేసిన మంత్రి ఎర్రబెల్లి



16లో..

## యాదాద్రికి ధీటుగా వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి

- మంత్రి హరీష్‌రావు



2 లో..

పాలకుర్తి, ప్రభాతవార్త : యాదాద్రికి ధీటుగా వల్మిడిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి అన్నిచర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు పేర్కొన్నారు. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి వారి మంగళశాసనములచే శ్రీ సీతారామాంజనేయ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.

## సదరం స్లాట్.. పరేషాన్




- 10 నిముషాల వ్యవధిలోనే ముగుస్తున్న బుకింగ్
- నెలల తరబడి ఇదే పరిస్థితి
- అర్హులకు దక్కని అవకాశం
- నిరాశగా వెనుదిరుగుతున్న దివ్యాంగులు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : సదరం స్లాట్ బుకింగ్ కోసం దివ్యాంగులు అవస్థలు పడుతున్నారు. ప్రతినెల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదరం శిబిరాలను మీ సేవా కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుందామనుకుంటే గంటలోపే స్లాట్ ముగుస్తుంది. దీంతో అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోలేక నిరాశతో వెనుదిరిగి వెళ్లాల్సి వస్తుంది. కొంమంది దివ్యాంగ శాతం (డిసెబిలిటి) తక్కువగా ఉన్నా, సదరం శిబిరాలలో వైద్యులకు మచ్చిక చేసుకొని మధ్యవర్తుల ద్వారా సదరం సర్టిఫికెట్లు పొందుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇందుకు గాను సదరం స్లాట్ బుకింగ్ తేది సమాచారం వీరికి ముందుగానే చేరుతుండటంతో ఈ పరిస్థితి నెలకొంటున్నట్లు ప్రచారం ఉంది.

2 లో..

## గురుదేవోభవ



- నేడు గురుపూజోత్సవం
- గురువులకే గురువు
- సర్వేపల్లి రాధాకృష్ణన్
- ఉపాధ్యాయులందరికీ ఆదర్శం

2 లో..

నెల్లికుదురు,ప్రభాతవార్త
మాతృదేవోభవ ! పితృదేవోభవ !! అచార్య దేవోభవ !!! అన్నారు పెద్దలు. తల్లితండ్రులు మనకు జన్మనిస్తే అజన్మకు సార్ధకత చేకూర్చేది అచార్యుడు మాత్రమే. ఓక విదంగా చెప్పాలంటే తల్లితండ్రులు తమ పిల్లలమీద మమకారం ఉండటంత సహాజం .కానీ ఎటువంటి రక్తసంబందం లేకుండా కేవలం సేవాతత్పరణతో సదావిరజిల్లే గురువే తల్లితండ్రులకన్నా గొప్పవాడని మనం అంగికరించక తప్పదు. మన సమాజంలో గురువు అంటే అజ్ఞానందకారం నుండి మనల్నీ జ్ఞాన మార్గమున నడిపేవాడే గురువు.

## జల్సాల కోసం నేరాలకు అలవాటు పడ్డాడు

- 16 కేసుల్లో నిందితుడు
- నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ పంపిన పోలీసులు
- నేరాలకు సంబంధించిన వివరాలను తెలిపిన డీసిపి రవీందర్



8లో..

## రహదారికి మరమ్మత్తులేవీ!

భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త: వరదలో తెగిపోయిన రోడ్డుకు మోక్షం కలగడం లేదు. వర్షం పడితే గుంతలమయంగా మారి అధ్వాన్నంగా మారుతోంది. తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి బ్రిడ్జితో పాటు రహదారి జూలైలో కురిసిన భారీ వర్షానికి రోడ్డుఅంతా పూర్తిగా ధ్వంసమైంది.



16లో..

# యాదాద్రికి ధీటుగా వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)చీ

మంత్రి దయాకర్‌రావు నేతృత్వంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల విగ్రహాల పునః ప్రతిష్ఠాపన, దేవాలయ పునః ప్రారంభోత్సవానికి త్రిదండి చిన్నజీయర్ స్వామి, రాష్ట్ర మంత్రులు టి.హరీరావు, ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, రాష్ట్ర ఆరోగ్య ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు, మైహోమ్ అధినేత రామేశ్వరరావు, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు ఆనంద భాస్కర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య హాజరయ్యారు. వారిని అత్యంత వైభవంగా అర్చకుల వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో మంత్రి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆహ్వానించారు. ముందుగా త్రిదండి చిన్నజీయర్ స్వామి కొత్తఆ నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో వేదమంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో ఇతర విగ్రహాలను ఆలయ గోపురంపై కలశాన్ని చిన్నజీయర్‌స్వామి ప్రతిష్ఠించారు. ఈసందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పురాతన దేవాలయాల అభివృద్ధితోపాటు నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు అత్యంత నిధులు మంజూరు చేస్తున్నామని గుర్తుచేశారు. దేవాలయాలలో మౌళిక వసతుల కల్పన భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన కృషి చేస్తుందన్నారు. దేవాలయాల నిర్మాణమే కాకుండా జీర్ణదశలో ఉన్న దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కింద ఇప్పటికే ఏడువేల దేవాలయాలకు నిదులు చెల్లిస్తున్నామన్నారు. గతంలో ధూప దీపాల కింద ఆరువేలు ఉండేదని దానిని రూ.10వేలకు పెంచారని మంత్రి తెలిపారు. రాష్ట్ర సీఎం ఆలయాలు నిర్మాణం చేస్తూ ప్రజల్లో భక్తీభావాన్ని పెంచుతున్నారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన ఈ పదేండ్లలో రాష్ట్రంలో ఎటువంటి కరువు కరువు కాటకాలు రాలేదని, ఆ దేవుడి ఆశీస్సులు కృప రాష్ట్రం, రాష్ట్ర ప్రజలపై ఉందన్నారు. మణుల గుట్టపై రామానుజ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చిన్నజీయర్‌స్వామి కోరగా ముణుల గుట్టపై నిర్మాణం చేపట్టి సీతారామచంద్రస్వామి కొండ నుంచి ముణులు గుట్టను కలుపుతూ వేలాడే వంతెన నిర్మాణం చేపడుతామని మంత్రి ఈసందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి దయాకర్‌రావు ఆధ్వరయంలో పాలకుర్తి అభివృద్ధి పథంలో దూసుకపోతుందని, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేస్తున్నారని కొనియాడారు. అంతేగాకుండా దేశస్థాయిలో అనేక అవార్డులు తీసుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని, అత్యధిక అవార్డులు తెచ్చుకున్న మంత్రిత్వశాఖ ఆయనదని పేర్కొన్నారు. చిన్నజీయర్‌స్వామి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ప్రాచీనమైన చరిత్ర ఉందని అన్నారు. వాల్మీకి రచనలు రచించిన ఈ ప్రాంతంలో సీతారాముల నడయాడిన నేలపై మహాద్భుతమైనటువంటి దేవాలయాన్ని నిర్మించడం అభినందనీయమని మంత్రి దయాకర్‌రావును అభినందించారు. సమాజంలో అందరూ బాగుండాలని, కలిసి మెలిసి ఉండేందుకే దేవాలయాలు నిర్మించారని ఆయన చెప్పారు. దేవాలయాల్లోనే కులాలు, మతాలు ఏమీ ఉండవని మానవులందరు కలిసి మెలసి ఉంటారని ఆయన చెప్పారు. మానవుడి బుద్ది ఆరోగ్యం అనుకున్న పనులు జరిగితే ఆనందాన్ని ఇచ్చేది సంపదని ఆయ చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.








# గురుదేవోభవ

(మొదటి పేజీ తరువాయి..)

ఇంత పవిత్రమైనది గురువు స్థానం.అన్ని వృత్తుల్లేకెల్లా ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉంటుంది.ఎందుకంటే ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే సమాజానికి అవసరమయ్యే శాస్త్రవేత్తలను, డాక్టర్లు, లాయర్లు, మేదావులను.. ఇలా అనేక విధాలైన భావిభారత పౌరులను సమాజానికి అందించగల్గిన తరగని శక్తి ఉత్పాదక కేంద్రంలాంటి వాడు "ఉపాధ్యాయుడు" అందుకే ఉపాధ్యాయుడు సమాజంలో ఎంతో గౌరవించబడుతాడు.ఈ లాంటి ఉపాధ్యాయు వృత్తిలో ఉండి అంచెల ంచెలుగా ఎదిగిన డాక్టర్ సర్వేపెల్లి రాధాకృష్ణన్ ఉపాద్యాయుల అందరికీ ఆధర్శం. వృత్తి,వ్యక్తిత్వం,సంస్కారం రీత్యా సర్వేపలి రాధాకృష్ణన్ ఎంతో ఉత్తముడు.సమ వ్యశక్తితో అసాధరణ ప్రజ్ఞాపాటవాలతో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా,తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిశారయన.ఉపాధ్యాయవృత్తికే ఆధర్శంగా నిలిచిన ఆచార్యులు సర్వేపెల్లి రాధాకృష్ణన్ తెలుగువారు కావడం మనందరికి గర్వకారణం.ఆయన పుట్టినరోజు ప్రతిసంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ ధినోత్సవంను నిర్వహించుకుంటాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపిన వ్యక్తి రాధాకృష్ణన్.ఎదుటివారికి భోదించడం వలన తన విజ్ఞానం వృద్ధిచెందుతుందని మనసా,వాచా నమ్మినవ్యక్తి సర్వేపల్లి.కష్టతరమైన అంశాన్ని కూడ విద్యా ర్థులకు అతి సులభంగా బోధించేందుకు తహతహ లాడే గురువు సర్వేపల్లి.ఉపాధ్యాయుడి బాధ్యత గురుతరమైందని,అలాంటి బోధనావృత్తికే తలమానికగా నిలిచిన మహోన్నత విజ్ఞాని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి క్లుప్తంగా నేడు తెలుసుకోవాల్సిన బాధ్యత భారతీయులుగా మనందరికి ఉంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888వ సంవత్సరం సెప్టెంబర్ 5న మద్రాసుకు సమీపంలోని తిరుత్తణిలో జన్మించాడు.ఆయన తల్లితండ్రులు వీరస్వామి,సీతమ్మలు.తండ్రి వీరస్వామి నాటి జమీందారు వద్ద తహసిల్దార్‌గా పనిచేసెవారు.వీరి మాతృభాష తెలుగు,సర్వేపల్లి బాల్యం,పాఠశాల విద్యాభ్యాసం తిరుత్తణిలోనే గడిచిపోయింది.అతువాత మద్రాసు క్రిస్టియన్ కాలేజీ నుండి ఎంఏ పట్టాపొందారు.1906లో రాధాకృష్ణ 16వ ఏట శివకామేశ్వరీతో వివాహం జరిగింది.వీరి దాంపత్యానికి ఐదుగురు కూమార్తెలు,ఒక్క కూమారుడు జన్మించారు. రాధాకృష్ణ సతీమణి శివకామేశ్వరీ 1956లో మరణించారు.రాధాకృష్ణన్ స్వతహాగా బాల్యంనుండి అసాధరణ తెలివితేటలు కనపర్చేవారు.రాధాకృష్ణ తెలవితేటలకు ఉపాధ్యాయులే ముగ్ధులైయ్యేవారు. విద్యార్థికి, ఉపాధ్యాయునికి మద్య సంబంధం ఏలా ఉంటుందో విడమర్చిన చెప్పారాయన. తొలుత అధ్యాపకుడుగా, వైస్ చాన్సులర్‌గా, దౌత్యవేత్తగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఇలా అంచెలంచేలుగా ఎదిగిన రాధాకృష్ణ చేసిన సేవలు చాలగొప్పవి, అనితరసాధ్యం. రాధాకృష్ణ అధిరోహించిన శిఖరాలు ఆయన జీవితంలోని అసాధారణ కోణాలను మనకు వెల్లడిస్తాయి.

సర్వేపెల్లి రాధాకృష్ణన్ 21 ఏళ్ళవయస్సులో మ ద్రాసు ప్రెసిడెన్సీ కాలేజిలో అధ్యాపకుడుగా పనిచేశారు.తత్వశాస్రంలో ఆయన ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వవిద్యాలయం ఆయన్నీ ప్రోఫేసర్‌గా ఆహ్వానించింది.ఆయన ఉపాన్యాసాలతో విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకునే వారు.కలకత్తా విశ్వవిద్యాలయంలో అచార్యుడిగా ఉన్న సమయంలో 'భారతత్వశాస్త్రం' అనే గ్రంథంను రచించాడు.ఆగ్రంథం విదేశీ పండితుల ప్రశంశలు అందుకుంది."మీరు ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ తీసుకుని ఉంటే మీకు ఇంకగొప్ప పేరు వచ్చేది" అని ఓ మిత్రుడు అనగా సర్వేపల్లి నేను ఆక్సుఫర్డుకు వెళ్తె అద్యాపకునిగా మాత్రమే వెళ్తా విద్యార్థిగా మాత్రము కాదు అన్నారట. దీనిని బట్టి సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు స్వదేశీ విద్యాలయాల పట్ల ఉన్న గౌరవం, ఆత్మాభిమానం ఎంతో ఉందో తెలుస్తుంది. అటుతరువాత వివిద దేశాల్లో తత్వశాస్త్రంపై ఉపాన్యాసాలు ఇచ్చి మాతృదేశ కీర్తిని పెంచిన ఘనత ఆయనకే దక్కుతుంది.1931లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌చాన్సిలర్‌గా,1946లో భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా, అప్పటి ప్రధాని నెహ్రు కోరిక మేరకు 1952-62వరకు భారత ఉపరాష్ట్రపతిగా,1967వరకు రాష్ట్రపతిగా పనిచేశారు.ఇలా అంచెలంచెలుగా ఎదుగుతూ 1969లో భాతర ప్రభుత్వం ఆయనకు "భారతరత్న"అవార్డుతో సత క్కరించింది.1975 ఏప్రిల్ 17న ఆయన తుదిశ్వాశ విడిచారు.

### విద్యార్థులను బావిభారత పౌరులుగా తయారుచేసేది గురువు మాత్రమే : కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలత

తల్లితండ్రులు తమతమ పిల్లల్నీ పాఠశాలకు పంపించినప్పటినుండి చిన్నారి విద్యార్థులను బావిభారత పౌరులుగా తయారుచేసే అవకాశం కేవలం గురువుకు మాత్రమే సాధ్యమౌతుందని అందుకే గురువుస్థానం పవిత్రమైనది. విద్యావ్యవస్థ మారినా గురువుస్థానం మాత్రం పదిలంగా ఉంటుంది.నేటి విద్యార్థులు ఒక గురువు స్థానాన్ని గౌరవించి మంచినడవడి నేర్చుకుని ఉన్నత స్థితులకు చేరుకోవాలి.

### ఎల్లవేళల విద్యార్థి మంచి భవిష్యత్‌ను కోరుకునేది గురువు : మద్ది లింగమూర్తి ఎచ్ఎం రామన్నగూడెం

కాల క్రమేన మారుతున్న ఈ విద్యావ్యవస్థలో అనునిత్యం ఉపాద్యాయులు నూతన విషయాంశాలను శోధిస్తూ విద్యార్థులకు తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఏలాంటి లాభాపేక్ష లేకుండా శిశ్యుని ఎదుగుదలను కోరుకునేది ఒక్క గురువు మాత్రమే.గురువులకే గురువైన సర్వేపల్లి రాధకృష్ణన్ ఆదర్శంగా తీసుకుని ఉపాద్యాయులు మందుకెళ్ళాలి.

# సదరం స్లాట్.. పరేషాన్..

మొదటి పేజీ తరువాయి

దీంతో అర్హులైన తమకు నెలల తరబడి స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం దక్కడం లేదని పలువురు దివ్యాంగులు వాపోతున్నారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా 50వేల మంది దివ్యాంగులకు ప్రతినెల రూ.15కోట్ల 8లక్షలు ఆసరా పింఛన్లు ప్రభుత్వం అందిస్తోంది. అయినప్పటికీ వందల సంఖ్యలో దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ల కోసం వేచిచూస్తున్నారు.

### పది నిముషాల వ్యవధిలోనే..

దివా ్యంగులకు వివిధ ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేందుకు ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సదరం శిబిరాలను నిర్వహిస్తోంది. ఇందుకు శిబిరాలు నిర్వహించే తేదీలను ముందుగానే ప్రకటిస్తోంది. శిబిరాలకు హాజరయ్యే దివ్యాంగులు మీ సేవా కేంద్రాలలో సంబంధిత సర్టిఫికెట్లు, పత్రాలను అప్‌లోడ్ చేస్తూ ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆరు రకాల దివ్యాంగ పరీక్షల కోసం ఒక్కో రకానికి ప్రతినెల 30 మందికి రెన్యువల్ కోసం కొత్తవారికి, మొత్తంగా నెలకు 360 మందికి సదరం సర్టిఫికెట్లు అందించేలా తేదీలు ప్రకటిస్తుంది. అయితే సదరం శిబిరాలకు స్లాట్ బుకింగ్ తేది ప్రకటించిన మరుసటిరోజు గంటల వ్యవధిలోనే స్లాట్ ముగుస్తుండటంతో చాలా మంది అరు ్హలైన దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోలేకపోతున్నారు. మధ్యవర్తులు కొందరు ముందే స్లాట్ బుకింగ్ తేదీలు తెలుసుకొని దరఖాస్తులు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దివ్యాంగశాతం తక్కువగా ఉన్న వారిపేరిట స్లాట్ బుకింగ్ చేసి సదరం ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఫలితంగా నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుందామని మీ సేవ కేంద్రాలకు వెళ్లే అర్హులైన దివ్యాంగులకు స్లాట్ బుకింగ్ కాకపోవడంతో వెనుదిరుగుతున్నారు. నెలల తరబడి ఇదే పరిస్థితి ఎదురవుతుందని పలువురు దివ్యాంగులు వాపోతునా ్నరు.

### ముందుగా గుర్తిస్తే..

జిల్లాలో భవిత కేంద్రాలలో దివ్యాంగులకు వివిధ రకాల సేవలు అందిస్తుంటారు. ముందుగా ఆయా కేంద్రాల పరిధిలో సర్వే చేపట్టి దివ్యాంగులను గుర్తించి వారికి భవిత కేం ద్రాలలో స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ వంటి 21 రకాల సేవలు అందించడంతోపాటు విద ్యను కూడా బోధిస్తున్నారు. కొందరు ఇలాంటి వారికి సైతం సదరం సర్టిఫికెట్లు దక్కడం లేదన్న విమర్శలునా ్నయి. ఈ నేపథ్యంలో ఆయా భవిత కేంద్రాలపరిధిలో దివ్యాంగులను గుర్తించి వారితో స్లాట్ బుక్ చేయడం, టోకెన్ ఇవ్వడం చేస్తే అర్హులైన వారికి సదరం సర్టిఫికెట్లు అందే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు వినిపిస్తునా ్నయి. అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు దివ్యాంగులు కోరుతున్నారు.

# నాలుగు క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

**- ఇద్దరిపై కేసు నమోదు - టవేరా వాహనం సీజ్**



గూడూరు/కేసముద్రం రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం మేగ్యాతండాలో సోమవారం నిర్వహించిన దాడుల్లో నాలుగు క్వింటాళ్ల నల్లబెల్లం, ఒక బస్తా పటికతో పాటు నాటుసారాయి పట్టుకున్నట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించగా ఒక టవేరా వాహనంలో నల్ల బెల్లం, పటిక తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. తండాలో చేపట్టిన సోదాల్లో వంద లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు తెలిపారు. నల్లబెల్లం, పటిక అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని సీజ్ చేసి గూడూరు ఎక్సైజ్ కార్యాలయానికి తరలించడం జరిగిందని, ఇందుకు బాధ్యులైన మేగ్యాతండాకు చెందిన భూక్య లక్ష్మణ్, వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గణేష్‌కుంట తండాకు చెందిన మునావత్ వసుంధర్‌లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుల్లో ఒకరు గతంలో గుడుంబా కేసులో తహాసిల్దార్ ముందు బైండోవర్ చేసిన వ్యక్తి ఉన్నాడని తెలిపారు. నల్లబెల్లం, పటిక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, నాటు సారా కాచినా, విక్రయించినా కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ భిక్షపతి తెలిపారు. ఈ దాడుల్లో హెచ్‌సి బుచ్చయ్య, కానిస్టేబుళ్లు సుధాకర్, నరేష్, బాలకృష్ణ, దేవేందర్‌లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజా వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ పోలంపల్లిలో నిరసన

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్**

మహాముత్తారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను వ్యతిరేకిస్తూ మండలంలోని పోలంపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మానేటి బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ మాట్లాడారు. దేశంలో రోజురోజుకు నిత్యవసర ధరలు అద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయన్నారు. కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారన్నారు. గ్యాస్ ధర 1200కు చేరిందని, బియ్యం ధర కేజీకి 60 పెరిగిందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేయ్యకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఆదివాసీ గిరిజనులకు 11లక్షల 50వేల ఎకరాలకు పోడు పట్టా ఇస్తానని చెప్పి నాలుగు లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలిచ్చి మోసం చేసిందన్నారు. ఆదివాసీ గిరిజనులకు ట్రైకార్డు లోన్స్ ఎంపిడిఓ కార్యాలయాల్లో ఎంపికైన అభ్యర్థుల పేర్లను ఆన్‌లైన్ చేయక అలాగే మగ్గిపోతున్నాయని వారన్నారు. ఈకార్యక్రమంలో బద్ది లక్ష్మీ, రామినేని శంకరమ్మ, ప్రమీల, మౌనిక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# పసరలో బస్టాండ్ లేక అవస్థలు పడుతున్న ప్రయాణికులు



గోవిందరావుపేట ప్రభాతవార్త:

పసర నాగారం గ్రామపంచాయితీలో మరుగుదోడ్ల నిర్మాణం కోసం ఎన్ హెచ్ వారు డ్రైనేజీ పై నిర్మించిన బస్టాండ్‌ను తొలగించారు. సంవత్సరం గడిచిన మరుగుదోడ్ల నిర్మాణం పూర్తయిన, బస్టాండ్‌ను తిరిగి నిర్మించే నాధుడే కరువయ్యాడని, సంబంధిత విషయమై ఎన్ హెచ్ వారిని అడిగితే గ్రామపంచాయితీ వారు తొలగించారని, వారిదే బాధ్యత అని సమాధానం ఇచ్చారు. ఈ ఇట్టి విషయమై గ్రామపంచాయితీ అధికారులను బస్టాండ్ నిర్మాణం, తమదే బాధ్యత అని ఎన్ హెచ్ వారు సమాధానం ఇస్తున్నారని తెలియజేస్తే, ఇంతవరకు వారు బస్టాండ్ దిశగా ఎలాంటి చర్యలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బస్టాండ్ లేక ఎండాకాలం మండుటెండలో, వానాకాలం జోరు వానలో, ప్రయాణికులు అవస్థలు పడుతూ ఉంటే, ఎవరికి వారే తమకు సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రయాణికుల కోసం నిర్మించిన మరుగుదొడ్ల వినియోగంలోకి రావాలంటే కూల్చివేసిన బస్టాండ్‌ను తిరిగి నిర్మిస్తే ప్రయాణికులకు సౌకర్యంగా ఉండటమే కాకుండా, బస్సులను బస్టాండ్‌లో నిలపడం వలన, పసర చౌరస్తాలో కలిగే ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోతాయని, దీనిపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్ నిర్మాణం జరిగేలా చూడడమే కాకుండా బస్సులను బస్టాండ్‌లోనే నిలిపే విధంగా ఆర్టీసీ వారు సైతం చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# భగవాన్ బాబా చూపిన బాటలో నడవాలి

**- పీఏసీఎస్ చైర్మన్, గ్రామ పంటేల్ దోంగ్రే మారుతి**



ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

సంత్‌శ్రీ భగవాన్ బాబా చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పీఏసీఎస్ చైర్మన్, గ్రామ పటేల్ దోంగ్రే మారుతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని దోంగ్రే కాంప్లెక్స్ వద్ద సంత్ భగవాన్ బాబా 127వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ దోంగ్రే మారుతి మాట్లాడారు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రాంసింగ్ మహారాజ్, ఉప సర్పంచ్ టేహరే గణేష్, కేంద్రే బాలాజీ, మండల కో ఆప్షన్ సభ్యులు మిర్జా జిలాని బేగ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, మాజీ సర్పంచన కోరెంగ సుంకటరావ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మోరే దిలీప్, మాజీ ఉప సర్పంచ్ మస్కే రాజవర్ధన్, వంజారీ సంఘం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని దీనివల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామ పరిధిలోని నోముల రాజయ్యపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడి సెంటర్‌లో ఇచ్చే పాలు, గుడ్లు బాలామృతంతో పాటు అన్ని ఆహార పదార్థాలు నిత్యం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్నారు. ఆహారంలో ఎక్కువ పోషక విలువలు ఉన్న పండ్లు పాలు గుడ్లు ఉండే విధంగా ఆహారాన్ని తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండడంతో పాటు తల్లికూడా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు సరోజని దేవి, ఆయా సుజాత, ఆశ వర్కర్ మంజుల, పలువురు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

### వివాహానికి ఎమ్మెల్యే సతీమణి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి అనుబంధ గ్రామముమల్లన్నపల్లి గ్రామానికి చెందిన భక్తు వజ్రమ్మ నారాయణ దంపతుల కూతురు వివాహానికి చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ సతీమణి సుంకె దీవెన ఆర్థిక చేయూతనుఅందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు వారు నిరుపేదలుఅని తెలియడంతో వివాహ ఖర్చుల కోసం ఐదువేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వై నియోజకవర్గ ఉపాధ్యక్షులు భక్తు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కడారి వెంకటేష్, కడారి నరేష్, తదితరులు పాల్గొన్నారు

### మంగళపల్లి హైమాక్స్‌లైట్ల ఏర్పాటు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని మంగళపల్లి గ్రామములో జడ్పీటీసీ నిధులతో హై మాక్స్ లైటును ఏర్పాటు చేశారు. దీనిని మాజీ గ్రంథాలయ చైర్మెన్ ఏను గు రవీందర్ రెడ్డి ప్రారం భించారు. ఈ కార్య క్రమంలో జడ్పీటీసీ మా చర్ల సౌజన్య వినయ్‌కుమార్, సిం గిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, నాయకులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, స్వామిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులను అణగదొక్కడమే నారాయణ రెడ్డి లక్ష్యం..

-నారాయణరెడ్డి దందాలపై అధిష్టానానికి ఫిర్యాదు -కోవర్ట్‌గా మారి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడు.. -దళిత వ్యతిరేఖిగా పేరుపొందిన నారాయణ రెడ్డి -కాంగ్రెస్‌కు అమ్ముడుపోయి పార్టీలో చిచ్చుపెడుతున్నాడు..! -భూకబ్జాదారున్ని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్



కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

దళితులను అణగదొక్కడమే చల్ల నారాయణ రెడ్డి లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆరోపించారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. దళితుల భూములు బెదిరింపుతో అక్రమంగా కబ్జాచేసి వారిని బానిసలుగా వాడుకుంటూ పార్టీలో చిచ్చు పెడుతూ బిఆర్ఎస్ అంటేనే జనంలో విసుగు పుటేటన విధంగా జనంలో వ్యతిరేఖత తీసుకొస్తున్న చల్ల నారాయణ రెడ్డిని వెనువెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, సిఎం కేసిఆర్‌కు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్‌కు విన్నపించినట్లు వారు తెలిపారు. మంథని నియోజకవర్గంలోని కాటారం మండలానికి చెందిన పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయి పార్టీ వ్యతిరేఖ కార్యకలాపాలకు, కార్యకర్తలను గందరగోళానికి గురి చేస్తున్నాడని ఆరోపించారు. అమాయక దళితుల భూములను వందల ఎకరాల్లో గుంజుకొని దళిత వ్యతిరేఖిగా ఈప్రాంతంలో పేరు పొందిన చల్ల నారాయణ రెడ్డి పార్టీలో అలజడి సృష్టిస్తున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆయన అరాచకాలు కొనసాగై కానీ కేసిఆర్ ప్రభుత్వంలో ఎలాంటి అరాచకాలకు తావు లేకుండా ఉండడంతో పార్టీలోనే ఉంటూ పార్టీపైనా విషప్రచారం చేస్తున్నాడన్నారు. అలాంటి భూబకాసురుడైన చల్ల నారాయణ రెడ్డిని పార్టీ నుండి బహిష్కరించాలని కోరారు. స్వయంగా పార్టీ వ్యతిరేఖ కార్యక్రమాలు ఎవరూ నిర్వహించిన ఉపేక్షించేది లేదని సిఎం కేసిఆర్ చెప్పినా కూడా కాంగ్రెస్ పార్టీలో లాగా తన ఆటలు సాగవని గ్రహించిన నారాయణ రెడ్డి పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు కోవర్ట్‌గా మారి మంథని నియోజకవర్గంలో పార్టీని భ్రష్టు పట్టిస్తున్నట్లు తెలిపారు. చల్ల నారాయణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సిఎం కేసిఆర్ ఆదేశాలను, పార్టీ నియమ నిబంధనలను పాటించడం లేదని, తక్షణమే వారిపైన చర్యలు తీసుకొని పార్టీ నుండి బహిష్కరించాలని కోరారు. ఈసమావేశంలో వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు నరివెద్ది శ్రీనివాస్, బొడ్డు రాజబాపు, గాలి సడువలి, వంగల రాజేంద్ర చారి, పసుల శంకర్, రాజబాపు, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## పోతర్ల అశోక్ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే గండ్ర

గణపురం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



గణపురం మండలకేంద్రంలో ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హాజరయ్యారు. గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే గండ్ర అశోక్ దంపతులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, పోతర్ల మల్లిఖార్జున్, గాజర్ల చింటూ, దివి వంశీ, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి జాబ్‌మేళాను గిరిజన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

-కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్



కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

నేటి జాబ్‌మేళాను గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరునాగారం పరిధిలో గల గిరిజన యువతీ, యువకులు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు నేడు జాబ్ మేళా కార్యక్రమాన్ని కాటారం మండలకేంద్రం లోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహిం చినట్లు వారు తెలిపారు. వయస్సు 18సంవ త్సరాల నుండి 35సంవ త్సరాల వయస్సు లోపు వారే అర్హులని తెలిపారు. కావున సంబంధిత విద్యార్హతలతో పాటు ఇతర ధృవీకరణ పత్రాలతో ఉదయం 10గంటలకు హాజరు కాగలరని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ శంకర్ నాయక్ కోరారు.

## అనాధల కోసమే ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ ఏర్పాటు

-ఫౌండేషన్ వ్యవస్థాపకులు మెండ మల్లయ్య

-బాసటగా నిలిచిన ప్రతాపరుద్ర ఫౌండేషన్

కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



కాటారం మండలానికి చెందిన బండెల నాగమ్మ అనే అనాధ వృద్ధురాలు మృతి చెందగా, సమాచారం అందించిన హనుమాన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా సమ్మయ్య సమాచారం మేరకు ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ నిర్వాహకులు మెండ మల్లేష్, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు మంత్రి రాజబాబు 50కేజీల బియ్యంను అందజేశారు. ఫౌండేషన్ వారు సహాయం చేయడాన్ని గమనించి మరోవ్యక్తి పొట్ట రమేష్ 25కేజీల బియ్యంను అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు మెండ మల్లేష్ మాట్లాడుతూ..అనాధలకు నిలయంగా మారుతున్న ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ అంచలంచలుగా సేవలు చేస్తూ ముందుకు దూసుకు వెళ్తుందని, దాతలు ఎవరైనా ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్‌కు సహాయం అందించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనీయర్ నాయకులు పొట్ట పోచయ్య, దుంపల బాపు, పంతకాని రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంవిటీసీని ప్రైవేటీకరణ చేయవద్దు..

-మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ మాదాసు సుదర్శన్



గణపురం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ఎంవిటీసీని ప్రైవేటీకరణ చేయవద్దని ఓసీ త్రీ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ మాదాసు సుదర్శన్ అన్నారు. సోమవారం మండలం లోని బసవరాజు పల్లిలోని కేటీకే త్రీ మేనేజర్ భానుప్రసాద్‌కు మైనింగ్ స్టాఫ్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..సింగరేణీ ఎంవిటీసీలో పని చేయడానికి రిటైర్డ్ మైనింగ్ సర్టిఫికెట్ కలిగిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తూ యాజమాన్యం ఇచ్చిన సర్క్యూలర్‌ను రద్దు చేయాలని, అనారోగ్యరీత్యా మెడికలన బోర్డుకి వెళ్లిన మైనింగ్ సోదరులను ఎంవిటీసీలో స్థానం కల్పించాలని కోరారు. సింగరేణీలో జరిగే ప్రతి ప్రమాదాలను మైనింగ్ సోదరులను బాధ్యులుగా చేస్తూ యాజమాన్యం తీసుకునే చర్యలను వ్యతిరేఖిస్తూ మైనింగ్ సోదరులను సర్ఫేస్ జనరల్ మజ్దూర్లుగా యాజమాన్యం తీసుకునే చర్యలను వ్యతిరేఖిస్తూ సింగరేణీ వ్యాప్తంగా మైనింగ్ స్టాఫ్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కృష్ణమూర్తి, శివ, బత్తుల వెంకటేశ్వర్లు, అలీమ్, రవి, లక్ష్మీనారాయణ, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మ తల్లి పున:ప్రతిష్టాపన పూజలు

గణపురం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని ధర్మరావు పేట గ్రామంలో పోచమ్మ తల్లి పున:ప్రతిష్టాపన పూజలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులు లంక రాజేశ్వర్ రావు శర్మ, లంక శ్రీనివాస్ శర్మ, వెంకటం మణ శర్మ, సుజిత్ సీత రామయ్య శర్మ ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించారు. ఉదయం గ్రామంలోని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్థులందరూ పోచమ్మ తల్లి ఆలయ ఆవరణలో హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తల్లి ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ ఆకుల సుభాష్, సర్పంచ్ పోతుల ఆగమ్మ, కమిటీ సభ్యులు గంపల వేణు, దూలం శంకర్, కటకం స్వామి, బొల్లం రాజమౌళి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేవిపిఎస్ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

-జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్

-సామాజిక రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలు విడుదల

కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ కాటారం మండలకేంద్రంలో కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. అనంతరం కేవిపిఎస్ కాటారం మండల అధ్యక్షుడిగా కాసిపేట కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరికిల్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కాసిపేట కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్, పలిమెల మండల అధ్యక్షుడు పొట్టన, దుర్గం తిరుపతి, మహదేవపూర్ మండల బాధ్యులు రాజన్న, చందు తదితరులు పాల్గొన్నారు.



# విధుల్లో చేరిన రెండవ ఏఎన్ఎంలు




కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా తమ డిమాండ్ల సాధనకై రెండవ ఏఎన్ఎంలు సమ్మె చేపట్టి సోమవారం విధుల్లో చేరారు. ఈమేరకు కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనికకు రెండవ ఏఎన్ఎంలు విధుల్లో చేరుతున్నట్లు వినతిని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, కమిటీ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస రావు ప్రభుత్వం ద్వారా చెప్పినట్లు తెలిపారు. దీంతో సమ్మెను విరమణ చేసి విధుల్లో చేరినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు సరళ, రజిత, రజిని, విజయలక్ష్మీ, సునీత, శ్యామల, శ్యామలత, స్వరూప రాణి తదితరులు ఉన్నారు.

# ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో వెనుకబడిన హన్మకొండ

హన్మకొండ ప్రభాతవార్త , సెప్టెంబర్04
జిల్లాలోని స్థానిక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం మూలంగానే హన్మకొండ అభివృద్ధి కుంటుపడుతుందని, హన్మకొండ వాసులకు అభివృద్ధి ఫలాలు అందని ద్రాక్షలా మారాయని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి మండిపడ్డాడు. సోమవారం కాంగ్రెస్‌పార్టీ సంకల్ప యాత్రలో భాగంగా ఏఐసిసి అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ రవీంద్రకుమార్ దళ్వి 30వ డివిజన్‌లో యాత్ర ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం నుండి రాజేందర్‌రెడ్డి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు ప్రాజెక్టుల కింద సెలెక్ట్ అయిన వరంగల్ ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ హయాంలోనే బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షాలు వచ్చిన సమయంలో మురుగునీరు రోడ్లపైకి వస్తుందన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్‌ను ప్రకటించారని ఇప్పుడు ఆ అభివృద్ధి ఏం అయిందో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలన్నారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారని ఇది సిగ్గుమాలిన చర్య అన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో సిఎం కేసీఆర్ వరంగల్‌కు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్దిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, పిసిసి సభ్యులు, కార్పోరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పరకాల అభ్యర్థిగా సోల్తికిరణ్‌ను ప్రకటించాలి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :
కేయూ మొదటి గేటువద్ద రాష్ట్రసాధనకోసం అనేకమంది కేయూ ఉద్యమకారులు ఉద్యమాన్ని చేస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం సీఎంకేసీఆర్ కేయూని మరిచిపోయి విద్యార్థి ఉద్యమకారులకు మొండ చేయి చూపించడం జరిగిందని, ఉద్యమకారులకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా ఉద్యమకారుల పోరాటానికి ఫలితం లేకుండా ఉద్యమకారులకు కనీసం గుర్తింపు లేకుండా చేయడం జరిగింద న్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఉద్యమం చేసినటువంటి ఉద్యమకారులకు టికెట్ ప్రకటించాలని పరకాల గడ్డలో అత్యధిక మంది బీసీలు ఓటర్లుగా ఉన్నారు కాబట్టి ఈ రాష్ట్రంలో 60 శాతం మంది బీసీలు ఉన్నారని, జనాభా ప్రాతిపదికన ఒక బీఈ ముద్దుబిడ్డ ఒక బీసీ ఉద్యమకారుడు సోల్తికిరన్‌గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే టికెట్లు ప్రకటించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ విద్యార్థి ఉద్యమ నాయకుడు సుదగాని మధు, అన్వేష్, శ్రవణ్, నరేష్, నటరాజ్, శ్రీను, అన్వేష్, కార్తిక్ పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్ నేటి ఇంజనీరింగ్ విద్యపైనే

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :
దేశ భవిష్యత్ నేటి ఇంజనీరింగ్ విద్యపైనే.. అని కేయూ కామర్స్ విభాగ అడ్జెంక్ట్ ఆచార్యులు, విశ్వవిద్యాలయ ఎన్ఇపిసెల్ సంచాలకులు ఆచార్య పి.కృష్ణమాచారి అన్నారు. విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నూతన విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రాం లో ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినులనుద్దేశించి ప్రసంగించారు. 21వ శతాబ్దంలో ఇంజనీరింగ్ విద్యలో విస్తృత మార్పులు వస్తున్నాయని అని నైపుణ్యలేమి ప్రస్తుత భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యఅని, మొదటి రోజు నుంచే లక్ష్యంపై దృష్టి ఉండాలని సోషల్ మీడియాకు భానిస కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సదానందం, ఫ్యాకల్టీ డాక్టర్ వీణ పాల్గొన్నారు.



## ఈనెల 6, 8వ తేదీన జరిగే బీపీఈడి, ఎంబీఏ పరీక్షలు 12న ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :
ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన కేయూ బీపీఈడీ అండ్ ఎంపీఈడీ విభాగ పరీక్షలు, 8వ తేదీనుంచి ప్రారంభం కావాల్సిన ఎంబీఏ, మూడు, ఐదు సంవత్సరాల న్యాయవిభాగ పరీక్షలు ఈనెల 12వ తేదీనుంచి ప్రారంభం అవుతాయని ముందుగా ప్రకటించిన విధంగా సెంటర్లలో, టైమ్‌లో ఎటువంటి మార్పు ఉండదని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చునని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## పేదల పక్షపాతి సిఎం కేసీఆర్



హన్మకొండ సెప్టెంబర్04, ప్రభాతవార్త
పేద, మధ్యతరగతి వారికి సొంతింటి కల సాకారం అయ్యేలా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం వడుప్ప ప్రైవేట్ టీచర్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతోపాటు కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌ను పేద,మధ్యతరగతి వారికి అపార్ట్‌మెంట్‌లో ఇళ్ల కట్టించి ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వారు మాట్లాడుతూ.. తక్కువ ధరకే ప్లాట్ అందించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. పేదవాడి సొంతింటి కల సాకారం అయ్యేలా తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వడుప్ప ఉద్యోగసంఘం నాయకులు పాల్గొన్నారు.

## విపక్షాలలో బిసిలకు ప్రాధాన్యత దక్కేనా?

### పరాకాల సెగ్మెంట్‌లో బిసి ఆశావాహులు!

పరకాల,ప్రభాతవార్త:
జనరల్ స్థానమైన పరకాల సెగ్మెంట్‌పై బిసిలు గురి పెట్టారు.అధికార పార్టీ తరుపును అగ్రవర్గాల వారికే అభ్యర్థిత్వం ఖరారు చేశారని బిసి వర్గీయులు ఆగ్రహంతో ఉన్నారు.అధికార పార్టీ బిసీ అభ్యర్థికే ఇవ్వాలని ఒక వర్గం భహిరంగంగా ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే.అలాగే పద్మశాలి వర్గీయులు కూడా పరకాల ప్రాంతంపై గురిపెట్టినట్లు తెలుస్తున్నది.ఈ క్రమంలో ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించని విపక్ష పార్టీలపై బిసిలకు అభ్యర్థిత్వం ఇస్తారని ఆసక్తితో ఉన్నారు.రిజర్వేషన్స్ ప్రతిపాదికన అభ్యర్థులను ఖరారు చేయాలని మహిళా రిజర్వేషన్‌లను కూడా పరిగణలోకి తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.ఇప్పటికే విపక్ష పార్టీల నుంచి పలువురు అభ్యర్థులు ఆయా పార్టీల అధిష్టాన వర్గానికి ధరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం.బీజేపి నుండి డా.కాళీప్రసాద్,కాంగ్రేస్ నుండి కొండా మురళీధర్‌రావు పేర్లు పరకాల సెగ్మెంట్ మీదకు వస్తున్నాయి.పరకాల నియోజక వర్గంలో పలు సమాజిక వర్గాలకు చెందిన బిసిల ఓట్లే అత్యదికంగా ఉన్నట్లు ఆయా పార్టీల నాయకులు చెబుతున్నారు.







## వల్మిడి ఆలయ పునః ప్రారంభోత్సవం
## విజయవంతంపట్ల ధన్యవాదాలు తెలిపిన మంత్రి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడిలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ పునః ప్రారంభం, విగ్రహాల పునః ప్రతిష్ఠాపన కార్యక్రమం విజయవంతం చేసిన ప్రజలకు, ఏర్పాట్లు చేసిన అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధన్యవాదాలు తెలియచేశారు. ఈసందర్భంగా కార్యక్రమం విజయవంతం చేసిన జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, ఇతర జిల్లాస్థాయి అధికారులు మంత్రి దయాకర్‌రావు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియచేశారు.



## పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్‌ఆర్ఎం నూతన విభాగాధిపతిగా శ్రీనివాసరావు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :
కేయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్‌ఆర్ఎం నూతన విభాగాధిపతిగా ఆచార్య పి. శ్రీనివాసరావును నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య శ్రీనివాసరావు ప్రస్తుత విభాగాధిపతి ఆచార్య టి.యాదగిరి రావు నుంచి బాధ్యతలను మంగళవారం స్వీకరించనున్నారు. ఆచార్య శ్రీనివాసరావు ఈ పదవిలో రెండుసంవత్సరాల కాలం పాటు ఉంటారని, ఆచార్య యాదగిరిరావు పదవీకాలం పూర్తికావడంతో ఈ ఖాళీ ఏర్పడిందని తెలిపారు. ఈసందర్భంగా పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య శ్రీనివాసరావును అభినందించారు.



## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి




ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. సోమవారం కేయూలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 128రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జరుపుల చందులాల్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ వీణ, డా.మధు, తూర్పాటి వెంకట్, మంజుల, సత్యజుల, వాణిశ్రీ, డా.కల్పన, డా.విజయ్‌కుమార్, రాజేష్‌రెడ్డి, దయాకర్, డాక్టర్ గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే ఆసుపత్రి నిర్మాణం పనులు చూద్దాం రండీ..!

**ఎమ్మెల్యే పెద్దికి మాజీ ఎమ్మెల్యే రేవూరి సవాల్**

నర్సంపేట సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నర్సంపేటకు మంజూరైన వైద్యకళాశాలను అడ్డుకుంటున్నానని నాపై తప్పుడు ప్రచారం తగదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి దమ్ముంటే ఆసుపత్రి నిర్మాణం పనులను చూసేందుకు సాంకేతిక నిపుణులతో ఇద్దరం పోదామని తన తప్పుఉంటే అక్కడే ముక్కును నేలకు రాకుతానని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు పెద్దికి సవాలు విసిరారు.సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను వైద్యకళాశాల మంజూరును అడ్డుకుంటున్నానని బీఆర్ఎస్ కార్యకర్తలు గొడవజరిగే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఆసుపత్రి భవన నిర్మాణంలో నాణ్యతలోపం పక్కన పెడితే సాంకేతిక నమూనా ఆకృతే సరిగా లేదన్నారు. ఇట్టి విషయాన్ని ఆధారాలతో సహ చూపిస్తే వైద్యకళాశాలను అడ్డుకునే కుట్రచేస్తున్నారని, సోషల్ మీడియాలో రెచ్చిపోవడం తగదని అన్నారు.కనీసం వంద ఏండ్లు ఉండాల్సిన ఆసుపత్రి భవనం పది కాలాలపాటు ఉండే పరిస్థితి లేదన్నారు.సాంకేతికంగా నిర్మాణం సరిగా లేకుంటే దేశవ్యాప్తంగా ఎన్నోభవనాలు కుప్పకూలిపోయిన సంధర్భాలు ఉన్నాయని అన్నారు.తాను భవిషత్ గురించి మాట్లాడితే టీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని బాధపడ్డారు.నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు లేనట్లైతే ఎన్ఐటీ నిపుణులతో తనిఖీ చేయించి ఎమ్మెల్యే పెద్ది తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణంలో ఆకృతి లోపాలు నిరూపిస్తే తాను అక్కడే ముక్కును నేలకు రాకుతానని



అన్నారు.సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారాన్ని ఎమ్మెల్యే జోక్యం చేసుకొని వెంటనే నిలిపి వేసి తన సవాలుకు సిద్దమైతే రెడీగా ఉండాలని సవాలు విసిరారు.ఈ సమావేశంలో ఆపార్టీ నాయకులు ఒడ్డెపల్లి నర్సింహారాములు,బాల్నే జగన్, సంతోష్ నాయక్, శ్రీనివాస్, పంజాల రాము, సతీష్, సంధీప్,మనీష్, పృధ్వీరాజ్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

చెన్నారావుపేట సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో భారాసలో చేరారు. ఈ సంధర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తాను కృషి చేశానని



పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు.అభివృద్ధి జరిగిందనడానికి నిదర్శనం రోజురోజుకు పార్టీలో చేరికలు పెరుగడమేనని అన్నారు.పార్టీలో చేరిన వారిలో నరిగె శ్రీనివాస్,కత్తెరపల్లి మహేందర్ ,ఆరెల్లి రాజు,బాలకృష్ణ, సాంబయ్య, రాజు కుమార్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నమిల్ల సురేష్,ఎంపీటీసీ పసునూటి రమేష్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు రాజులపాటి ఉమాదేవి అశోక్,ఉప సర్పంచ్ వేములపల్లి రాజు,రాములు,సంధ్యా, రంజిత్, రాజు,భాస్కర్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు రామకృష్ణ మృతి

గణపురం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

గణపురం మండలకేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్(42) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గతంలో ఆంధ్రప్రభ పత్రికలో పనిచేసిన రామ కృష్ణ



ప్రస్తుతం ఈనాడు గణపురం రిపోర్టర్‌గా పని చేస్తున్నాడు. ఈమధ్య అతని ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడు రామకృష్ణకు భార్య పూర్ణిమ, కూతురు రుద్రమ, కుమారుడు చాణిక్యలు ఉన్నారు. రామకృష్ణ మృతి పట్ల జిల్లా జర్నలిస్టు సంఘాలు,ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

# కేశవాపూర్‌లో మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమం



ములుగు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :

ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామంలో మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమం ఆదివారం మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి ఆధ్వర్యంలో, మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్ పర్య వేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణాకర్, మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, బిజెవైఎం మండల అధ్యక్షులు గంగుల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కారుపోతుల దేవేందర్ గౌడ్, కొత్త వీరస్వామి, పత్తి నాగేశ్వర్ రావు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిమట్ల తిరుపతి గౌడ్, ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, మండల కోశాధికారి పైడాకుల మల్లేష్, కేశవాపూర్ బూత్ అధ్యక్షులు గొల్లపల్లి రవి, కిసాన్ మోర్చ మండల ఉపాధ్యక్షులు పెరిక ధరాన్న

# మావోయిస్టుల కదలికలపై నిఘా ఉంచాలి

**సమీక్షా సమావేశంలో ఏఎస్పీ**

ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలపై మరియు మావోయిస్టుల యొక్క సమాచారం అంశమై స్థానిక ఏఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఇంటర్ స్టేట్ బోర్డర్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల పోలీస్ అధికారులు సమావేశమై చర్చించుకోవడం జరిగింది. ఏఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ మావోయిస్టుల కదలికలపై నిఘా పెట్టి సంబంధిత సమాచారాన్ని ఇరు రాష్ట్రాల అధికారులు పంచుకోవడం ద్వారా మావోయిస్టుల కదలికలను కట్టడి చేయడం శులభతరమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, భూపాలపట్నం ఎస్‌డిపివో భవేష్ సమరత్, బీజాపూర్ అడిషనల్ ఎస్పీ (ఓపిఎస్) వైభవ్ బంకర్,మణుగూరు ఎస్‌డిపివో ఎస్.వి. రాఘవేంద్రరావు, ములుగు ఎస్‌డిపివో ఎన్.రవీందర్, ఏడూళ్ల బయ్యారం సీఐ కె. శివ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## వ్యవసాయ యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



నర్సంపేట సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వ్యవసాయ యంత్రాలను రైతులు వినియోగించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలు అన్నారు.సోమవారం పట్టణంలోని ఎంఎఆర్ గార్డెన్‌లో పంటనష్ట పరిహారంచెక్కులను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మార్చి నెలలో కురిసిన వర్షాలకు పంట నష్టం కలుగగా నియోజకవర్గానికి 32,334 మంది రైతులకు రూ.37,50,54750 మంజూరయ్యాయని అన్నారు.దేశవ్యాప్తంగా వచ్చిన వివిధ కంపెనీల ద్వారా కొత్తకొత్త యంత్రాలను తక్కువ ధరకే పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.50 శాతం సబ్సిడితో 452 యంత్రాలను రైతులు కొనుగోలు చేసేందుకు అందుబాటులో ఉంటాయని అన్నారు.మొదట చిన్న సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇస్తూ తార్పాలిన్ షీట్లు,రోటావేటర్లు,పవర్ స్ప్రేయర్లు,ఎల్కక్ట్రిక్ మోటర్లు తదితర చిన్నమోటర్లు అందించనున్నట్లు తెలిపారు. నర్సంపేట, లక్నెపెల్లి, మాదన్నపేట, ముత్తోజుపేట,గురిజాల కస్టర్లకు సంబంధించిన 5193 మంది రైతులకు రూ.53,84,6500 పంట నష్టపోయిన చెక్కులను పంపిణీ చేశారు.ఎంపీపీ,జెడ్పీటీసీ,పిఎసిఎస్ చైర్మన్‌లు,వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రతి రూపం ఎమ్మెల్యే పెద్ది



నల్లబెల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గ అభివృద్దికి ప్రతి రూపం ఎమ్మెల్యే పెద్ది సుధర్శన్ రెడ్డి అని మేడపల్లి సర్పంచ్ లావుడ్య తిరుపతి పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మితండా నుండి రంగా చెరువు మీదుగా గోవిందాపురం వెళ్లే రహదారి కోసం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుధర్శన్ రెడ్డి ఒక కోటి పదిలక్షల రూపాయలు ఐటీడిఎ మంజూరు చేయడంతో మండలంలోని మేడపల్లి సర్పంచ్ లావుడ్య తిరుపతి ఎమ్మెల్యే పెద్దితో పాటు ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటాలకు సోమవారం పాలాభిశేకం చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నర్సంపేట నియోజకవర్గంలో ఎవరు చేయలేనంత అభివృద్ధి సంక్షేమ పథకాలను అంధించిన ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే పెద్ది అని ఆయన గుర్తు చేశారు.అభివృద్ధికి ప్రతి రూపం ఎమ్మెల్యే పెద్ది అని దీనికి నిదర్శనం ప్రతిగ్రామంలోని అంతర్గత రోడ్లు అనేక రహదారుల రూపకల్పనే కారణమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కట్టకోల సోమన్న,ఆసరవెల్లి అధ్యక్షులు అజ్మీర బాసు,రాంపూర్ ఉపసర్పంచ్ గాదం రాజకుమార్, మాజీ ఎంపీటీసి సంఘి పోషాలు, చందర్, సాయన్న, మైన బాలు,హుస్సేన్, వీరన్న,రాంచరణ్, తిరుపతి, రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఎన్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయం లేక అవస్థలు

**- జిల్లా ఏర్పాటు నుండి పట్టించుకోని ప్రభుత్వం - ఏ పనికైనా భూపాలపల్లి సర్కిల్‌కు వెళ్లాల్సి వస్తుంది - ములుగులో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి**

**ములుగు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో ఎన్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయం లేకపోవడంతో పాలనా పరంగా అధికారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ములుగు జిల్లా ఏర్పాటు జరిగి సుమారు నాలుగున్నరేళ్లు కాస్తున్న ఎస్ఈ కార్యాలయం ఏర్పాటులేక పోవడం, ఎస్ఈ పోస్టు సైతం లేకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 9 మండలాల్లో 25, 33/11 కెవి సబ్ స్టేషన్‌లు ఉండటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగాక కేసిఆర్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరంటు ఇచ్చి ప్రజల కష్టాలు తీర్చారు. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2 న ఏర్పాటు జరుగగా మొదటి ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాడు. తెలంగాణ రాష్ట్రంను బంగారు తెలంగాణ చేయాలనే సంకల్పంతో కేసిఆర్ ప్రజల వద్దకే పాలన చేరాలనే ఉద్దేశ్యంతో 10 జిల్లాలు ఉన్న రాష్ట్రాన్ని మొదట 31 జిల్లాలు కొత్తగా ఏర్పాటు చేయగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు జరిగింది. ఈ జిల్లా కిందనే ములుగు జిల్లా ఉండటంతో ఎస్ఈ పోస్టు మంజూరు చేసి, సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల ముందు ములుగులో జరిగిన ఎన్నికల బహిరంగ సభకు వచ్చిన కేసిఆర్ ములుగు జిల్లాను ప్రకటించారు. ములుగు జిల్లాలో దాదాపు అన్ని కార్యాలయాలు ఏర్పాటు జరిగడంతో పాటు ఇటీవల రోడ్డు రవాణ కార్యా లయం సైతం ఏర్పాటు జరిగింది. ములుగు జిల్లా కేంద్రంలో ఎన్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాల యం లేకపోవడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ఈ ఇంచార్జీగా వ్యవహరిస్తున్నారు. భూపాలపల్లి జిల్లా ఏర్పాటు అయినప్పటి నుండి కూడా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని



ఎన్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయంలోనే ములుగు కరంటు నిర్వహణ పరమైన పనులు జరుగుతున్నాయి. అయితే ములుగు లో ఎస్ఈ కార్యాలయం ఏర్పాటు చేయకపోవడంతో ములు గు నుండి సుమారు 40 కిలోమీటర్ల దూరం వస్తుంది. అలాగే మంగపేట, వాజేడు, వెంకటా పురం, ఏటూరునాగారం తదితర మండలాల నుండి సుమారు 100 కిలోమీటర్లకు పైనే ఉండ టంతో వినియోగదారులు, ట్రాన్స్ కో అధికారులు నానా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ములుగు జిల్లా కేంద్రానికి ఎస్ఈ పోస్టు మంజూరు చేయడంతో పాటు ఎన్‌పిడిసి ఎల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రజలు

# ముదిరాజులను గుర్తించని పార్టీలపై సమర భేటి

**- టిఆర్ఎస్ ఒక్క సీటు ఇవ్వకపోవడం దారుణం - ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్**

**ములుగు, సెప్టెంబర్, ప్రభాతవార్త :**
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులను గుర్తించని రాజకీయ పార్టీలపై సమరభేరి మోగించాలని ముదిరాజు మహాసభ ములుగు జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజు, ములుగు నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇంచార్జి పటమట రఘు ముదిరాజ్ అన్నారు. ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ 115 అభ్యర్థుల జాబితాలో ఒక్క ముదిరాజును కూడా అభ్యర్థిగా అసెంబ్లీ సీటు కేటాయించ పోవడం ముదిరాజులను అవమానించడమేనని వారు తెలిపారు. ముదిరాజులను రాజకీయ పార్టీలు, మహానాయకులు పార్టీల జెండాలను మోయడానికి, వాళ్లకు జేజేలు కొట్టడానికి, ఓట్లు వేయించడానికి ఉపయోగించుకుంటున్నారని,



చట్ట సభలకు పంపించే ఆలోచనలు లేవని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60 లక్షలు ముదిరాజులు ఉన్నారని, జనాభా దామాషా ప్రకారం ముదిరాజులకు కనీసం 10 ఎమ్మెల్యే సీట్లయిన కేటాయించాలని వారు తెలిపారు. ముదిరాజులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కుతుందని వారు ఆవేదన చెందారు. రాష్ట్రంలో రెడ్ల రాజ్యం, వెలమ రాజ్యం నడుస్తుందని, రెడ్డి కులస్థులకు 40 సీట్లు, వెలమలకు 11 సీట్లు, కమ్మలకు 5 సీట్లు, ముస్లింలకు 2 సీట్లు, బీసీలకు 23 సీట్లు, ఎస్సీలకు 20 సీట్లు, ఎస్టీలకు 12 సీట్లు అధికార పార్టీ కేటాయించిందని అన్నారు. మహిళలకు 33 శాతం పర్సెంటేజీ అని కవితక్క వారిని మోసం చేశారని, మొత్తంలో 7 గురు మహిళలకే సీట్లు ఇచ్చారని వారు ఆవేదనం చెందారు. ప్రతి నియోజకవర్గంలో ముదిరాజులు రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని దేవేందర్ ముదిరాజు, రఘు ముదిరాజలు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు శానబోయిన వెంకట మల్లయ్య, జిల్లా ముదిరాజు నాయకులు ఏర్ల వెంకన్న, జిల్లా ముదిరాజు మహాసభ ఉపాధ్యక్షులు పిట్టల వెంకటస్వామి, రెడ్డి నర్సయ్య, ములుగు, లక్నవరం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సాదు రఘు, పులుగుజ్జు వెంకన్న, వెంకటాపూర్ మండల ముదిరాజు మహాసభ అధ్యక్షులు, లక్ష్మీదేవిపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సాదు శంకర్, కొంతం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రెస్ క్లబ్ భూమి పూజా కార్యక్రమం

**కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పిచైర్మన్, పీవో**

**భారీ వర్షాలు, వరదలలో పాంత్రికేయుల సేవలు ఎనలేనివి : ఐటిడీఏ పీవో అంకిత్**

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్జల్ పాషా ఆధ్వర్యంలో సోమ వారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా ములుగు జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి, ఐటిడీఏ పీవో అంకి త్‌లు హాజరై ఉదయం 10.35 నిమిషాలకు వేద మంత్రాల నడుమ భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం పీవో అంకిత్ మాట్లాడుతూ ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలలో పాత్రికేయుల సేవలు ఎనలేవని కొనియాడారు. సకాలంలో ప్రజలను అప్రమత్తం చేయడంతో సహాయ, సహకారాలు అందించడం జరిగిందన్నారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తమ వంతుగా ఏదైనా అవకాశం ఉంటే సహకరిస్తామని అన్నారు. అనంతరం జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. పాత్రికేయులు, ప్రజలకు ప్రభుత్వానికి సమా చారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తు న్నారని అన్నారు. అర్హులైన పాత్రికేయులకు గృహ లక్ష్మీ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తామని అన్నారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి,సీఐ రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, ములుగు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్,, తుమ్మ మల్లారెడ్డి, ఎంపిటీసీ గుడ్ల



దేవేందర్,పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, కావిరి చిన్ని కృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గండేపల్లి సత్యం, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు నూకా ప్రభాకర్, గౌరవ సలహాదారుడు చింతలపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అలవాల శ్రీనివాస్, బోడ సత్యం, పర్వతాల లాలయ్య,బొల్సాని గౌరి శంకర్, కుదురుపాక రాజేష్, గంపల శివ కుమార్, వసంత రమేష్, పెండ్యాల ప్రభాకర్, సాయి, రాజు, గోపాల్, వాసు, వర ప్రసాద్, భిక్షపతి, దామోదర్, నర్సయ్య, ప్రతాప్, లకుమయ్య, శ్రీనివాస్, రవి, గంజి రమేష్, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# మీసేవ నిర్వహకుల సమస్యలు పరిష్కరించాలి



**వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్04,ప్రభాతవార్త:**
మీసేవ కేంద్రాలు నిర్వహించే నిర్వాహకుల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ మండల పరిధిలో మీసేవలు నిర్వహించే నిర్వహకులు తహశీల్దార్ సృజన కుమార్‌కి సోమవారంనాడు వినతి పత్రం అందజేశారు.దీనిపై స్పంది oచిన అయన మీసేవ నిర్వహకుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్ఠికి తీసుకువెళ్తనని హామిఇచ్చారు.ఈసందర్భంగా మీసేవ కేంద్రాల నిర్వహకులు మాట్లాడుతూ గతంలో ఉన్న పహణీ,ఆర్ఓఆర్,రేషన్‌కార్డ్ ప్రింటింగ్,ఓటర్ గుర్తింపు కార్డ్ ప్రింటింగ్ సర్వీసులు మళ్ళీ పున:రుద్దరించాలని,మీసేవా కేంద్రాల నిర్వహకులకి హెల్త్‌ఇన్స్ రెనన్స వర్తింపజేయాలని,పంచాయతీ బిల్లులు,కరెంట్ బిల్లుల చెల్లింపులు సర్వీసులలో పోందుపరచాలని అన్నారు అలాగే ఏఎంసీ ఫీజులను రద్దు చేసి స్టేషనరి.ఇంటర్‌నెట్,కరెంట్ బిల్లులను ఉచితంగా కేంద్రాలకి అందించాలని కోరారు.ఈకార్యక్రమంలో మీసేవ నిర్వహకులు చిడెం రవికుమార్,చిట్యాల చక్రి,అలెం నర్సింహులు,వెన్నల ఏడుకోండలు తదితరులు పాల్గోన్నారు.

# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**వెంకటాపురం(నూగూరు),సెప్టెంబర్04,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్దానిక గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్ద(సెర్ప్) కార్యలయం అవరణలో మహిళ సంఘాల సహాయకుల వేతనాల పెంపుని హర్షిస్తు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఎన్నో ఏళ్ళుగా గ్రామాల్లో సంఘాల బలోపేతంకి కృషిచేస్తు మహిళ సంఘాల సహాయకులుగా ఉన్న తమను గుర్తించి ప్రభుత్వం వేతనాలు పెంచడం పట్ల వారు అనందం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా మండల అద్యక్షురాలు సాధనపల్లి శారద మాట్లాడుతూ వేతనాల పెంపు మహిళ సంఘాల సహాయకులకి ఎంతగానో ఉపకరిస్తుంది అని ఇన్నిరోజులు చాలిచాలని జీతాలతో నెట్టుకోస్తున్నం అని ఇప్పుడు ఈపెంపు కోంత ఊరటనిచ్చిందన్నారు. ఈవేతనాల పెంపుతో పోదుపు సంఘాల అర్దిక బలోపేతానికి మరింత కృషి చేస్తాం అన్నారు ఈకార్యక్రమంలో కార్యదర్శి అన్నపూర్ణ,రోడ్డ శ్రీలత,అరుణకుమారి, ఆది లక్ష్మి, సమ్మక్క,పద్మజ తదితరులు పాల్గోన్నారు.

# పాత వాహనాల విడిభాగాల వేలం పాట

**ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో వేలం పాట**

**పాత వాహనాల విడిభాగాల పాట రూ. 73,500లు**



**ములుగు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆదివారం ఎస్పీ గౌస్ ఆధ్వర్యంలో పాత వాహనాల విడి భాగాలు వేలం పాట నిర వ్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా జిల్లా అదనపు ఎస్పీ ఏఆర్ కమాండెంట్ సదానందం నోడల ఆఫీసర్‌గా జిల్లా మోటర్ ట్రానో ్సపర్టు ఆఫీసర్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సంతోష్ వ్యవహరించారు. వేలం పాటకు పలు జిల్లాల నుంచి తరలివచ్చారు. వేలం పాట నిర్వహించగా మూడు లాట్లకు నగదు రూ. 73,500 లు వరంగల్ ఆటోనగర్‌కు చెందిన సయ్యద్ షరీఫ్ ఉద్దీన్ సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదా నందం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ కిరణ్, జిల్లా మోటర్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ రిజర్వ్ ఇన్స్‌పెక్టరు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



మహబూబాబాద్, ప్రభాతవార్త

ఈ నెల 15న జరిగే టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టెట్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్దులు కావాలన్నారు. జిల్లాలోని మహబూబాబాద్, తొర్రూరు డివిజన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి పేపర్ ఉదయం 9.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 17పరీక్షా కేంద్రాలలో 3845మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 15పరీక్షా కేంద్రాలలో 3242మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని మొత్తంగా 7087మంది హాజరవుతారన్నారు. పోలీస్‌శాఖ గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, రెవెన్యూ, విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రశ్న పత్రాల పర్యవేక్షణకు ఆదేశించామన్నారు. పరీక్షల పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల నిర్వహణకు విద్యుత్‌శాఖ నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా, మున్సిపాలిటి నుండి శానిటేషన్, త్రాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ ఏర్పాట్లు, లైట్స్, ఫ్యాన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ చేపడుతామన్నారు. సెల్‌ఫోన్‌లకు అనుమతి లేదని, అలాగే గాజులు, చెవిరింగ్‌లు, బూట్లతో పరీక్షా కేంద్రాలకు అనుమతించబోమన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్షా సమయాలను బట్టి బస్‌లను నడుపాలన్నారు. 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చెన్నయ్య, ఆర్డివో అలివేలు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, ఆర్డివో వెంకన్న, తొర్రూరు మున్సిపల్ కమీషనర్ సరస్వతి, విద్యుత్‌శాఖ డి.ఈ సునితదేవి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు

# సత్వర పరిష్కారం చూపాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 36దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణీలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# జల్సాల కోసం నేరాలకు అలవాటు పడ్డాడు

### 16 కేసుల్లో నిందితుడు ఒకే ఒక్కడు

### నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ పంపిన పోలీసులు

### నేరాలకు సంబంధించిన వివరాలను తెలిపిన డీసిపి రవీందర్



నల్లబెల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

సుఖ జీవనానికి జల్సాలకు అలవాటు పడి ఓ వ్యక్తి 13 సంవత్సరాలుగా అనేక నేరాలు చేస్తూ పోలీసులకు పట్టుబడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రం సమీపంలోగల శనిగరం జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఈస్ట్ జోన్ డీసిపి రవీందర్ కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన పత్తి శ్రీనివాస్ రెడ్డి గత 13 సంవత్సరాలుగా అనేక నేరాలకు పాల్పడుతూ మావోయిస్టునని చెప్పుకుంటూ ప్రజాప్రతినిధులను అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు దండు కోవడంతో పాటు ఇటీవల మావోయిస్టుల ప్రాబల్యం తగ్గడంతో తన జల్సాలకు అవసరమైనన్ని డబ్బులు సరిపోకపోవడంతో నకిలీ ఏసిబి అధికారిగా అవతారం ఎత్తాడు. ఈ నిందితుడు అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయం వరంగల్ వారికి తన సెల్ ఫోన్ ద్వారా ఫోన్‌చేసి సీసీఎల్ఏ హైదారాబాద్ కార్యాలయం నుండి మాట్లాడుతున్నానని నమ్మించి ఉమ్మడి జిల్లా లోని అన్ని మండలాల్లోని ప్రభుత్వ సర్వేయర్ల సెల్ నెంబర్లతో కూడిన లిస్టును సేకరించాడు నల్లబెల్లి, నెక్కొండ, పర్వతగిరి, మండల సర్వేయర్లకు గత నెలలో ఫోన్ చేసి నేను ఏసిబి ఆఫీస్ నుండి ఫోన్ చేస్తున్నాను మీరు లంచాలు తీసుకుంటున్నారు అని బెదిరించడంతో పాటు ఏసిబి కార్యాలయంలో మీ చిట్టా ఉందని నమ్మపలికి ఈ చిట్టానుండి మీపేర్లు తొలగిస్తాను అంటూ లక్షల రూపాయల డిమాండ్ చేయడం ప్రారంభించాడు. ఇది గమనించిన సంబంధిత సర్వేయర్లు కొంతమంది ఆరా తీయగా మరికొంతమంది భయభ్రాంతులకు గురై ఎంతో కొంత డబ్బులు ముట్టజెప్పారు. నల్లబెల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న మీరాల మల్లయ్యకు నేరస్తుడు ఫోన్ కాల్ చేసి నేను ఏసిబి కార్యాలయం నుండి ఫోన్ చేస్తున్నాను అంటూ డబ్బులు డిమాండ్ చేశాడు. బాధిత మల్లయ్య నా అకౌంట్‌లో డబ్బులు లేవు మీరు నల్లబెల్లికి రండి సార్ డబ్బులు ఇస్తానని చెప్పడంతో నిందితుడు శ్రీనివాస్‌రెడ్డి సోమవారం నల్లబెల్లి మండల కేంద్రానికి జాతీయ రహదారి మీదుగా బయలుదేరాడు. ఇదే సమయంలో స్థానిక ఎస్సై నగేష్ సిబ్బందితో జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేపడుతుండగాపోలీసులను గమనించిన నిందితుడు పోలీసులు తన కోసమే వచ్చారు అనుకొని పరారీ అయ్యేందుకు ప్రయత్నించాడు. వెంటనే పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా గత 13 సంవత్సరాలుగా అనేక రకాల నేరాలకు పాల్పడుతూ అధికారులను, ప్రజాప్రతినిధులను టార్గెట్గా చేసి ఫోన్ ద్వారా బెదిరించి డబ్బులు వసూలు చేశాను చేస్తూన్నానని పోలీసులకు తెలిపాడు. తెలంగాణ రాష్ట్రంలోనే కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఇలా నేరాలకు పాల్పడినట్లు నిందితుడు పోలీసుల సమక్షంలో ఒప్పుకున్నట్లు ఈస్ట్ జోన్ డీసిపి రవీందర్ పేర్కొన్నారు. నిందుతిడిపై గతంలో 16 కేసులు ఉన్నాయని వీటితోపాటు మరో కేసును నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు. నిందితుడుని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై నగేష్ ను సిబ్బందిని డీసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ తిరుమల్ గ్రామీణ సీఐ కిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాసుపత్రికి దారేదీ!

### బురదమయంగా మారిన తాత్కాలిక రహదారి

### కలెక్టరేట్ మరమ్మత్తులతో శాశ్వత రహదారికి అంతరాయం

### ఇబ్బందులు పడుతున్న రోగులు, బంధువులు, అంబులెన్స్ నిర్వాహకులు



భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

వంద పడకల ఆసుపత్రికి వెళ్లాలంటే సాహసం చేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ ఆసుపత్రికి వెళ్లేందుకు ఉన్న ప్రధాన రహదారి కలెక్టరేట్ పనులు సాగుతుండటంతో నిలిపివేశారు. తాత్కాలికంగా ఉన్న ఆసుపత్రికి వెళ్లేందుకు రహదారి ఉంది. అయితే, ఈ రహదారిని కాస్త సరి చేయాల్సి ఉండగా ఎవరూ పట్టించుకోకపోవడంతో చిన్నపాటి వర్షానికే పూర్తిగా బురదమయంగా మారింది. ఆసుపత్రికి రోగులు గానీ, వారి బంధువులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో పాటు అంబులెన్స్ లు కూడా ఈ రహదారి గుండా వెళ్లాల్సి రావడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నడవలేని స్థితిలో, ద్విచక్రవాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితిలో రోడ్డు మారింది. తాత్కాలికంగా చర్యలు చేపట్టి మట్టి పోయించి చదును చేయాలని పలువురు కోరుతున్నారు.

# కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### విచారణ జరిపిన ఇరిగేషన్ అధికారులు.



తొర్రూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త

డివిజన్ కేంద్రంలోని పిఎస్ఆర్ స్కూల్ పక్క నుండి వెళ్తున్న డిబిఎం 59వ కెనాల్‌పై గత శనివారం కెనాల్ కబ్జాకు గురవుతుందని తక్షణమే విచారణ జరిపించాలని ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా సోమవారం ఏఈ శ్రీనివాసరావు కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు సురేష్ బాబులు మాట్లాడుతూ, కెనాల్ భూమిని కబ్జా చేసిన పిఎస్ఆర్ పాఠశాలపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇరిగేషన్ అధికారులు భూమిని స్వాధీనం చేసుకొని తక్షణమే కంచెలను తొలగించాలని కోరారు. ప్రభుత్వ కెనాల్ భూమిలోనే పిఎస్ఆర్ పాఠశాల ప్రవేశద్వారం ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఏఈ శ్రీనివాసరావు ను వివరణ అడుగగా కెనాల్ కుడివైపున 44 ఫీట్ల దారి వాస్తవంగా ఉండాలన్నారు. కాలువ దారిని కొలువగా 21 ఫీట్లు మాత్రమే ఉందని తెలిపారు. దారిని ఆ క్రమించుకొని కంచె తిప్పిన పిఎస్ఆర్ పాఠశాల యజమాన్యానికి నోటీసు ఇచ్చామని వెంటనే కంచెను తొగించాలని సూచించినట్లు తెలిపారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సా గింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మం గళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# వరంగల్ తూర్పులో బిజెపి అభ్యర్ధిగా అవకాశం కల్పించండి

## రాష్ట్రపార్టీకి ధరఖాస్తు చేసుకున్న అల్లం నాగరాజు



**వరంగల్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:**
తెలంగాణలో రానున్న సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీనుండి ఎమ్మెల్యే అభ్యరిగా వరంగల్ తూర్పు నుండి అవకాశం కల్పించాలని రాష్ట్రపార్టీకి ప్రముఖ న్యాయవాధి అల్లం నాగరాజు ధరఖాస్తు చేసుకున్నారు. సోమవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎన్నికల భాధ్యులకు తన ఎమ్మెల్యే ధరఖాస్తు పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నుండి అవకాశం కల్పించాలని ఇప్పటివరకు రాష్ట్ర పార్టీ ఆదేవాల మేరకు ప్రతీ కార్యక్రమంలో శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. తూర్పు నియోజక వర్గంలో బిసి అభ్యర్ధిగా బలమైన సామాజిక వర్గంకు చెందిన వ్యక్తిగా వ్యక్తిగత సంబంధాలు కలిగిన నాయకునిగా గుర్తించాలని కోరారు. అధికార పార్టీ బలం బలహీనతలతో పాటు అభివృద్ధి తప్పుల తడకలై అవగాహన ఉందని అవకాశం ఇస్తే వరంగల్ తూర్పులో బిజెపిని గెలిపిస్తానని వరంగల్ తూర్పును అభివృద్ధి బాటలో నడిపిస్తానని తెలిపారు. వరంగల్ వాసిగా రాజకీయంగా వరంగల్ తూర్పులో ప్రజల కష్టసు:ఖాలు తెలుసని అధికార ప్రతిపక్ష పార్టీలపై ఎదురు దాడి చేసే దమ్ము ధైర్యం ఉందని అన్నారు. న్యాయవాధిగా అధికార పార్టీ అక్రమ అరెస్టులకు ధీటుగా పోలీసులతో పాటు అధికారపార్టీ నాయలకులపై తిరగబడిన సంధర్బాలు ఉన్నాయని పార్టీ అన్ని హంగుల్లో ఆలోచించి అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




# బిజెపి టికెట్‌కోసం గంట రవికుమార్ ధరఖాస్తు

## వరంగల్ తూర్పు నుండి అవకాశం కల్పించాలని అభ్యర్ధన

**వరంగల్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:**
తెలంగాణలో రానున్న శాషన సభ ఎన్నికల్లో బిజెపి పార్టీనుండి ఎమ్మెల్యే అభ్యరిగా వరంగల్ తూర్పు నుండి అవకాశం కల్పించాలని గంట రవికుమార్ సోమవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎన్నికల భాధ్యులకు తన ధరఖాస్తు పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నుండి అవకాశం కల్పించాలని ఇప్పటివరకు రాష్ట్ర పార్టీ ఆదేవాల మేరకు ప్రతీ కార్యక్రమంలో శక్తివంచన లేకుండా కృషి చేశానని ఇంచార్జీలు అభ్సర్వర్లు పూర్తిస్థాయిలో వరంగల్ తూర్పులో విచారణ జరిపి తన అభ్యర్ధిత్వాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు నియోజక వర్గంలో బిసి అభ్యర్ధిగా బలమైన సామాజిక వర్గంకు చెందిన వ్యక్తిగా వ్యక్తిగత సంబంధాలు కలిగిన నాయకునిగా గుర్తించాలని కోరారు. అధికార పార్టీ బలం బలహీనతలతో పాటు అభివృద్ధి తప్పుల తడకలై అవగాహన ఉందని



అవకాశం ఇస్తే వరంగల్ తూర్పులో బిజెపిని గెలిపిస్తానని వరంగల్ తూర్పును అభివృద్ధి బాటలో నడిపిస్తానని తెలిపారు. నగరంలో విధ్యాసంస్ధలు, కంప్యూటర్ ఇన్‌స్టిస్ట్యూట్‌లు సాఫ్ట్‌వేర్ సంస్ధలతో జిల్లాలో సుపరిచితున్ని అని పార్టీ అధిస్టానం ఒక్క అవకాశం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, జడ్పిచైర్మన్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:**
భీమదేవరపల్లి మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో పదికోట్ల నిధులతో అభివృద్ధి పనులను హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీషబాబు జడ్పిచైర్మన్ సుధీర్‌బాబు సంయుక్తంగా శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ బుల్లోని పల్లెలో కోటిరూపాయలతో, కొప్పూర్ గ్రామంలో మూడుకోట్లతో, మల్లారం గ్రామంలో ఆరుకోట్లతో వంగర గ్రామంలో ఇరువై లక్షలతో మండల గ్రామ పంచాయితీ అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, ఎంపిడివో ఎల్ బాస్కర్, వైసిపి ఏర్రాా, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, జిల్లా కోఆప్సన్ సభ్యుల అధ్యక్షులు షరీఫ్ ఉధ్దీన్, సీనియర్ మైనారిటీ నాయకులు నవాబ్ పాషా, బొల్లనీ పల్లి సర్పంచ్ అరకాల రాజు, కొప్పూర్ సర్పంచ్ గద్ద రాజమణీ సమ్మయ్య, సర్పంచ్ రాజిరెడ్డి, వంగర సర్పంచ్ ఆలూరు రజిత, తదితర గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఎమ్మెల్యే అధర్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారు

## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

## బీఆర్‌ఎస్‌పై ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఉంది ... డా.పి కాళీప్రసాద్




**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో బీజేపి పార్టీ కార్యాలయంలో బీజేపి పార్టీ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆద్వర్యంలో విలేకరులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బీజేని నాయకుడు డా.కాళీప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాలలో ఎమ్మెల్యే టికెట్ ఎవరికి ఇచ్చినా బీజేపి అభ్యర్తిని గెలుపించుకుంటామని తెలిపారు. దళితులను చిన్న చూపు చూస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని దళితులే ఓడిస్తారిని అన్నారు. బీజేపి నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్టుగా అబద్దపు ప్రచారాలు మానుకోవాలని అన్నారు. ఇటీవల రామక్రిష్ణాపూర్ గ్రామంలో పర్యటించామని ప్రజలు కాళీప్రసాద్‌ను అక్కున చేర్చుకున్నారని తెలిపారు. ఆ గ్రామం నుండి వంద మంది బీఆర్‌ఎస్‌లో చేరినట్టు ఎమ్మెల్యే అబద్దపు ప్రచారం చేశారని వారంతా బీఆర్‌ఎస్ కార్యకర్తల చదువుకునే విద్యార్థులని వారిని రాజకీయ ఊబిలోకి లాగుతున్నారని విమర్శించారు. పథకాల పేరుతో దరఖాస్తుదారుల నుండి వచ్చిన సొమ్మును కొల్లగొడుతూ సీఎం కేసీఆర్ కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రభుత్వ పధకాలు అసలైన అబ్దిదారులకు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ నాయకులకు ఇచ్చి నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. పరకాలలో చల్లా ధర్మారెడ్డి అధర్మ పాలన ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డికి ప్రజలు బుద్ది చెప్తారని అన్నారు.

డా.పి కాళీప్రసాద్ మాట్లాడుతూ నడికూడ మండలంలోని గ్రామాలలో పర్యటిస్తున్న మాకు బీఆర్‌ఎస్‌పై తీవ్ర వ్యతిరేఖత ఉన్నట్టుగా కనపడుతుందని ఏ వర్గ ప్రజలు కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా లేరని అన్నారు. ముఖ్యంగా రైతుల నుండి తీవ్ర వ్యతిరేఖత ఉందని రైతుబందు ఇచ్చి వారికి కావాల్సి న సదుపాయాలు కల్పించడం లేదని విమర్శించారు. రైతులు బతికి ఉన్నపుడు రైతు బందు ఇచ్చేకన్నా రైతుకు గిట్టుబాటు ధర కల్పించి రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలన్నారు. అదే విదంగా కౌలు రైతులకు కూడా ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. రైతు బందుతో కేవలం భూస్వాములకు మాత్రమే బాగుపడుతున్నారని అన్నారు. పరకాలలో ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమం

## హజరైన ఎమ్మెల్యే ఆరూరి రమేశ్



**మామునూర్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:**
ఖిలావరంగల్ మండలం మామునూర్‌లో శ్రీ పోచమ్మ దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, డివిజన్ అధ్యక్షులు అక్కపెల్లి స్పందన్ గౌడ్, ఖిలావరంగల్ పిఏసిఎస్ డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి, మండల రైతు బంధు కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, వల్లాల రాము, డివిజన్ యూత్ అధ్యక్షులు జన్ను భరత్, మన్నె హరీష్, కొట్టే అశోక్, ఈధ ప్రభాకర్, హుస్సేన్, క్రాంతి, స్వామి, వంశీ, అలయ కమిటి సభ్యులు గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**
జూట్ బ్యాగుల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకొని భవిశ్యత్తులో ప్రభుత్వం ద్వారా లభించే లబ్దిని పొందాలని గూడూరు ఇంచార్జి ఎంపిడిఓ కరణ్‌సింగ్ కోరారు. మండలంలో ఉపాధిహామీ పథకం కింద వంద రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న మహిళలకు గూడూరులోని ఐకెపి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాన్ని కరణ్‌సింగ్ సోమవారం సందర్శించి శిక్షణ పొందుతున్న వారికి పలు సూచనలు చేసారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి ఎంపిక చేసిన 35 మంది మహిళలకు డిఆర్‌డిఎ (సెర్ప్), ఆర్‌ఎస్‌ఇటిఐ (ఎస్‌బిఐ బ్యాంకు)ల సంయుక్త ఆధ్వర్యంలో 12 రోజుల పాటు ఈ శిక్షణ ఇస్తున్న క్రమంలో ఇన్ స్ట్రక్టర్స్ చెపుతున్న దానిని శ్రద్దగా విని జూట్ బ్యాగుల తయారీలో పట్టు



సంపాదించుకోవాలన్నారు. బ్యాగుల తయారీలో నైపుణ్యం సాధించిన వారికి వాటి తయారీ ద్వారా ఉపాధి పొందేందుకు ప్రభుత్వం నుండి లబ్ది చేకూరే అవకాశం ఉందన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**భద్రాచలం ప్రభాతవార్త:**
జిల్లా కోర్టు భధ్రాద్రికొత్తగూడెం వారి ఆదేశాల మేరకు ఈనెల 8న భద్రాచలం కోర్టు నందు లోక్ అదాలత్ నిర్వహించబడునని భద్రాచలం కోర్టు ఇంచార్జ్ జడ్జి ఎం.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుకి ఊహించని విధంగా రూ.100 మాత్రమే ఫైన్ వేయడం జరుగుతుందని,, అలాగే రాజీ పడదగిన కేసులు, చెక్కు బౌన్స్, శ్రీరామ్ సిటీ కేసులు, చిన్న చిన్న గొడవల కేసులు, భార్య భర్త కేసులు, కుటుంబ సమస్యల కేసులు, బీఎస్ఎన్ఎల్ కేసులు, బ్యాంక్ కేసులు వంటివి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరిత ఉపశమనం చేసుకోవాలని భద్రాచలం జడ్జి వెంకటేశ్వర్లు తెలియజేశారు.

జనగామ వార్త



## రాజనర్సయ్యకు ఘనసన్మానం

జనగామ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :



జనగామ పట్టణం అంబేద్కర్‌నగర్‌లో టీఎన్‌జీవోస్ కాలనీ పోచమ్మ తల్లి దేవాలయం నిర్మించిన సందర్భంగా సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణ కార్యక్రమంలో ఎంతో శ్రమించిన అసోసియేట్ అధ్యక్షులు రాజనర్సయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంపత్, రాంనర్సయ్య, ఉప్పలయ్య, జనగాం సీటీయూనిట్ అధ్యక్షులు రాజేష్, సెక్రటరీ మధు, పాలకుర్తి యూనిట్ అధ్యక్షులు చందర్ పాల్గొన్నారు.

## స్టేటస్కో ఆర్డర్ ఎత్తివేయాలని ఎమ్మెల్సీ పోచంపల్లికి వినతి

బచ్చన్నపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :



మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామ శివారులో ఉన్న 174సర్వేనంబర్‌పై ఉన్న స్టేటస్కో ఆర్డర్‌ను ఎత్తివేయాని కోరుతూ సీపీఎం బృందం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సీపీఎం బృందం నాయకులు సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ 174సర్వేనంబర్‌పై ఉన్న స్టేటస్కో ఆర్డర్‌ను రద్దుచేయడం కోసం జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి లేఖ రాయమని కోరుతూ సీపీఎం బృందం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సర్వేనంబరు పూర్తిగా ప్రభుత్వ అసైన్డ్ భూమి అని తెలినా దానిని ప్రభుత్వం స్వాదీనం చేసుకోవడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అట్టి భూమిని ప్రభుత్వం వెంటనే స్వాదీనం చేసుకుని నిరుపేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ చేశారు. ఈకార్యక్రమంలో పర్వతం నరసింహులు, కడకంచి బాలరాజు, కడకంచి మల్లయ్య, తూర్పాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మన్సూన్ హెల్త్, ఆయుష్ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు

కొడకండ్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం మన్సూన్ హెల్త్, ఆయుష్ మెడికల్ క్యాంపు ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం డాక్టర్ ప్రీతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాలలో 151మంది బాలికలకు వైద్యపరీక్షలు నిర్వహించి 51మంది బాలికలకు సంబంధించి సమస్యలను నిర్ధారించి మందులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# రైతు పక్షపాతి సీఎం కేసీఆర్

- అభివృద్ధి సంక్షేమం ధ్యేయం సీఎం కేసీఆర్ లక్ష్యం
- జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ కీలకపాత్ర

పాలకుర్తి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :

సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమంకోసం అహర్నిశలు కృషిచేస్తున్న రైతు పక్షపాతి అని రాష్ట్ర వైద్య ఆర్థికశాఖమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని వల్మిడిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని చిన్నజీయర్ స్వామిజీతో కలిసి ప్రారంభించారు. అనంతరం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంత్రి హరీష్‌రావు మంత్రులు దయాకర్‌రావు, ఇంద్రకరణరెడ్డి, సత్యవతి రాథోడ్‌లతో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా రూ.160కోట్ల నిధులతో ఆలయ అభివృద్ధి పనులు, స్మృతివనం ప్రారంభించారు. హరితహోటల్ నిర్మాణంకోసం భూమి పూజ చేశారు. మిషన్ భగీరథ గెస్ట్‌హౌస్ ప్రారంభించి గిరిజన భవన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీష్‌రావు మాట్లాడుతూ



కొంతమంది డిక్లరేషన్ అంటూ నాటకాలకు తెరలేపుతున్నారని, కానీ ప్రజలు మాత్రం కేసీఆర్‌ను మూడవసారి సీఎం చేయాలని సెల్ఫ్ డిక్లరేషన్ చేశారన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా వికలాంగులకు నాలుగువేల రూపాయల పెన్షన్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందని అన్నారు. మేము అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నామని, ఇతరులు అబద్దాలు చెప్పి ఓట్లు అడుగతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24గంటల్లో వస్తున్న కరెంటు వేరే ప్రభుత్వం వస్తే కరెంట్ వచ్చే పరిస్థితి లేదని, దేశంలో రైతులకోసం 75వేల కోట్లు రైతుబంధు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చి దేశంలో కూడా కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని దేశంలో బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని, రాష్ట్రంలో ఒక్కసీటుకూడా రాదని జమిలి ఎన్నికల పేరుతో మోసం చేసేందుకు చూస్తున్నారని ఆయన అన్నారు. జమిలి కమిటీలో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఒక్కరినైనా ఎంపిక చేయకపోవడం ఈ రాష్ట్రాలపైన చిన్నచూపు బీజేపీ చూస్తుందని విమర్శించారు. దయాకర్‌రావు ఆధ్వర్యంలో పాలకుర్తి ఎంతో అభివృద్ధి చెందిందని, నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు దేవాదుల ద్వారా నిధులు తెప్పించిన నాయకుడు దయాకర్‌రావు అని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్నివిధులుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడుతూ గత నలభైఎనిమిదేళ్లలో ఏనాడు చేయని అభివృద్ధి సీఎం కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గాన్ని అన్ని రంగాలు అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఎంపీ దయాకర్, జనగామ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రమేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కుమార్తెను చూసేందుకువెళ్లి అనంతలోకాలకు

బచ్చన్నపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :

కన్న కూతురు ఆస్పత్రిలో ప్రసవం కాగా చూడడానికి వెళ్లుతూ రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన బచ్చన్నపేటలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రానికిచెందిన దేవరకొండ కిష్టయ్యకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు, ముగ్గురి వివాహాలు జరిగాయి. చిన్నకుమార్తె కొద్దిరోజుల క్రితం జనగామ చంపక్‌హిల్స్‌లోని ఎంసీహెచ్‌లో ప్రసవం కాగా ఆఇవారం రాత్రి సమయంలో ఆస్పత్రిలో ఉన్న కుమార్తె చూసేందుకు కిష్టయయ బచ్చన్నపేట నుంచి జనగామకు వెళ్లుతున్న క్రమంలో మొండికుంట వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. అక్కడే ఉన్న వాహనదారులు



పోలీసులకు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం జనగామ నుంచి హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా మృతిచెందాడని తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ సతీష్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామం నుంచి పలువురు బీఆరెస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పాఱ్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా సింగరాజుపల్లి బీఆర్ఎస్ పార్టీలో అవినీతి పరులకు తెలంగాణ వ్యతిరేకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని నిజమైన తెలంగాణ వాదులకు, మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి గౌరవం ఇవ్వడం లేదనే కారణంగా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు వారు తెలిపి ఆత్మగౌరవం లేనిచోట బీఆర్ఎస్‌లో ఉండలేమని, పాలకుర్తి స్థానిక మహిళ అయిన ఝాన్సీ రెడ్డిని గెలిపించడానికి కాంగ్రెస్‌లో చేరామని, నిజమైన తెలంగాణ వాదులు, ఆత్మగౌరవం కలిగిన వారందరు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాలని ఈసందర్భంగా వారు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వారిలో జోగు శ్రీశైలం నల్ల నర్సయ్య, బత్తిని రాములు,



అటికం యాదగిరి, అటికం నాగరాజు, జోగు రాములు, వారాల మల్లేశ్, ఒట్టిపల్లి రాములు, కనకయ్య,రాపాక రాములు, రాపాక సుధాకర్, కొండబోయిన రాములు, బత్తిని భిక్షపతి తదితరులు ఉన్నారు. అనంతరం అన్నారం షరీఫ్ దర్గాకు చేరుకుని పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమనాయకుడు, పాలకుర్తి నియోజకవర్గ నాయకుడు ఇప్ప పృధ్విరెడ్డి, సింగరాజుపల్లి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండ మల్లారెడ్డి, కార్యదర్శి నల్ల యాదగిరి, ఉపాధ్యక్షుడు అతికం ఎల్లయ్య, ముఖ్యనాయకులు జోగు నర్సయ్య, అటికం నర్సయ్య, మేకపోతుల నర్సయ్య, జాటోతు చంద్రయ్య, తాళ్లపల్లి వేణు, బత్తిని భాస్కర్ పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలకు 5 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలి

-కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేసి ధర్నా చేసిన చర్ల మండల వరదభాదితులు




చర్ల ప్రభాతవార్త: భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కలెక్టర్ కార్యాలయాన్ని వరద బాధితుల పోరాట సంఘం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో చర్ల మండల ముంపు గ్రామాల వందలాది మంది ప్రజలు ముట్టడించడం జరిగింది. ఈ పోరాటానికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరద బాధితులు చేస్తున్న పోరాటం న్యాయమైనదని, కచ్చితంగా ఈ వరద బాధిత ప్రజలకి ఇంటి స్థలం ఇయాల్సిన బాధ్యత అధికారులపై ప్రభుత్వంపై ఉన్నది అని అన్నారు. కేసీఆర్



కూడా వరదల మయంలో వరద బాధితులని ఆదుకుంటానని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇస్తానని ఇల్లు నిర్మించేదుకు రూ.10లక్షలు కూడా కేటాయిస్తారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వరదబాధితులకు హామీ ఇచ్చేటప్పుడు ఎక్కడా కూడా ఫలాన కులం వారికే ఇంటి స్థలాలు ఇస్తామని, ఫలానా కులానికి చెందిన వరద బాధితుల సమస్యలు మాత్రమే పరిష్కరిస్తామని, ఎక్కడా చెప్పలేదు కానీ జిల్లా కలెక్టర్ అర్హత గల కులాలైన వరద బాధితులకు మాత్రమే ఇంటి స్థలాలు ఇచ్చేదానికి ప్రయత్నిస్తాము అనడం విడ్డురంగా ఉందని అన్నారు. వరదల సమయంలో కులాలకతీతంగా గ్రామాలకు కచ్చితంగా ముంపు ప్రాంతాలను ఎందుకు పరిశీలించారని, కులాలకు అతీతంగా వరద బాధితులను ఎందుకు పరిశీలించారని జిల్లా కలెక్టర్‌ని ప్రశ్నించారు. గోదావరి వరదకు కులంతో పనిలేదని, అన్ని కులాల ఇళ్లను, అన్ని కులాల గ్రామాలను తేడా లేకుండా ముంచుతుందన్న సంగతి భద్రాద్రికొత్తగూడెం కలెక్టర్‌కు తెలియదా అని అన్నారు. వెంటనే చర్ల మండలంలో కులంతో మతంతో ప్రాంతంతో సంబంధం లేకుండా వరదబాధితులైన ప్రతీ కుటుంబానికి 5 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. సుదూర ప్రాంతాల నుండి వందలాది మంది వరద బాధితులు వస్తే కనీసం వారి బాధ వినడానికి ఒక్క నిమిషం కూడా కలెక్టరు సమయం ఇవ్వకపోవడం దుర్మార్గం అని అన్నారు. ఆ మాత్రం దానికి ఎందుకు ఈ గ్రీవెన్స్ డేలు పెట్టడం అని మండిపడ్డారు. ప్రజలు బాధలు వినడానికి అధికారులకు ఓపిక సమయం లేనప్పుడు ప్రజాదర్బార్‌లు పెట్టడం మానెయ్యండని అన్నారు. ఎంతటి అధికారులైన ప్రజలకు పనిచెయ్యడానికేనేది మరువవద్దని అన్నారు. అనంతరం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ.. వరద బాధితులు పోరాటం చేస్తుంటే పోలీసులకు ఎందుకు అంత ఉలిక్కి పడుతున్నారని అన్నారు. చర్ల పోలీసులు వరదబాధితులు కలెక్టర్‌ని కలవడానికి వస్తున్న వాహనాలను ఆపించే ప్రయత్నాలు చేశారని, ప్రజలు కలెక్టరుని కలిస్తే పోలీసులకు వచ్చిన నొప్పి బాధ ఏమిటని ప్రశ్నించారు. చర్ల పోలీసువారు ఇలాంటి తప్పుడు పనులు మానుకోకపోతే ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకుంటారని, ఉన్న గౌరవాన్ని పోగొట్టుకుంటారని, ఈ పద్ధతి మానుకొని వరద బాధితులను నాయకులని వెంటాడటం మానుకోవాలని అన్నారు. అధికారులు వరద బాధిత ప్రజల సమస్యలని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. కాబట్టి తక్షణమే ఈ సమస్యపై దృష్టి సారించాలని పరిష్కరించాలని అన్నారు. ఇంటి జాగాలు ఇచ్చేదాకా ప్రజలు మరింత పట్టుదలతో ముందుకు కొనసాగాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరద బాధిత పోరాట సంఘం అధ్యక్షులు కొండాచరణ్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కెచ్చెల కల్పన, ప్రజాపంద పార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల నాయకులు ముద్దా భిక్షం, గోకినపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, నిమ్మల రాంబాబు, కొండా చరణ్, దాసరి సాయిబాబు, పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగెల శివప్రశాంత్, వరద బాధిత పోరాట సంఘం, నాయకులు కొండా కౌశిక్, బోడా సందీప్, కే.నాగరాజు, యం.దేవీ, యం.ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

-హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్

వరద బాధితులు వినతిపత్రం కలెక్టరుకు ఇచ్చిన అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. సాధ్యాసాధ్యాలు పరిశీలించి గ్రామాలలో సర్వే జరిపి ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన వారికి తప్పకుండ న్యాయం చేస్తం అని హామీ ఇచ్చారు.

# భారీ ర్యాలీకి బీమా శ్రీధర్ ఘన స్వాగతం

కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని నాయకులగూడెం నుంచి ప్రధాన రహదారి వెంట పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్ సెంటర్, త్రీటౌన్ సెంటర్ నుంచి ఎంజీరోడ్ మీదుగా పాల్వంచ వరకు కొనసాగింది. సుమారు 500 కార్లతో జరిగిన ఈ భారీ ర్యాలీ కొత్తగూడెం త్రీ టౌన్ సెంటర్ రైల్వే స్టేషన్‌కు చేరుకోగానే బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బీమా శ్రీధర్ ఆధ్వర్యంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులకు ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే గెలుపునకు మార్గాలని అన్నారు. మరోసారి కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టి మరలా సీఎం అవుతారని అన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని, బీఆర్ఎస్ వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరిస్తామన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా వాటిని ఎదురించి ప్రజాక్షేత్రంలో గెలుపొందడం ఖాయమని అన్నారు. రాష్ట్ర అధిష్టానం చెప్పిన విధంగా పనిచేస్తామని చెప్పారు.



# కేసీఆర్‌తో భేటీ అయిన ఉద్యమకారుడు తాళ్లూరి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి వెంకటేశ్వరరావు చాలా కాలం తర్వాత ఎట్టకేలకు ప్రగతి భవన్‌లో అడుగుపెట్టారు. తనను కలవాల్సిందిగా సీఎం కేసీఆర్ ఇటీవల ఎమ్మెల్సీ తాతా మధు ద్వారా తాళ్లూరికి కబురు చేశారు. దీంతో తాళ్లూరి వెంకటేశ్వరరావు సోమవారం శ్రీనగర్ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌ను వెంటబెట్టుకొని ప్రగతి భవన్‌కు వెళ్లారు. అక్కడ తొలుత రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్‌ను కలిసి ఆయనతో మాట్లాడారు. అనంతరం సీఎం కేసీఆర్‌తో మాట్లాడారు. మున్సిపాలిటీ మురుగునీటి వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే రూ.50 లక్షలు నిధులు మంజూరు చేస్తూ సీఎం కేసీఆర్ కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# పాలకుర్తి వార్త

## చింత చంద్రయ్య మృతిపట్ల నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికిచెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్ తండ్రి చింత చంద్రయ్య సోమవారం సాయంత్రం మృతిచెందడంతో ఆయన భౌతికదేహాన్ని బీఆర్ఎస్ నాయకులు పల్ల సుందర్‌రామిరెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చింత రవి, హనుమంతు, మహేష్, బస్వ మల్లేశం, నవీన్, మహేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీటీమ్స్ ప్రధాన లక్ష్యం: ఎస్పీ

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త: మహిళలు, యువతులు బాలికలు ఆకతాయిల వల్ల కానీ మరే విధమైన వేధింపుల వల్ల కానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లైతే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ వినీత్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని అన్నారు. విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీటీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని అన్నారు. నేరుగా సంప్రదించలేని వారు 8712682131 నంబర్‌కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## యూనియన్ వివాదంతో నిలిచిపోయిన లారీలు

- బొగ్గు రవాణాకు ఆటంకం

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త: లారీ యూనియన్‌లో ఏర్పడ్డ అంతర్గత కలహాలతో లారీలు నడవక బ్రతకడం కష్టంగా మారిందని కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని తమకు న్యాయం చేయాలంటూ సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌లో ఉన్నటువంటి లారీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీస్‌లో సోమవారం లారీ ఓనర్లు వారి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు. గత కొన్ని రోజులుగా రెండు వర్గాల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరులో తాము నలిగి పోతున్నామని లారీలు నడవక కుటుంబాలను పోషించలేకపోగా లారీ కిస్తీలు, ఇన్సూరెన్స్‌లు చెల్లించలేకపోతున్నామంటూ ఫైనాన్స్ కంపెనీలు తమ లారీలను తీసుకెళ్తున్నారని ఒక వర్గం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి యూనియన్‌లోని ఒక వర్గం వ్యక్తులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన లారీ డ్రైవర్లను బెదిరించి అక్కడ నుంచి వెళ్లిపోవాలని లేకుంటే అద్దాలు పగలకొడతామని ఇష్టమొచ్చినట్లు బూతులు తిట్టారని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సీఐ రమేష్‌బాబు ఇరుపక్షాలను పిలిపించి మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా ఆఫీస్ వద్ద ఎస్సై జుబేదాబేగం, ఎస్సై రామకృష్ణ, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. దీంతో లారీలు నడవకపోవడంతో బొగ్గు రవాణాకు ఆటంకం ఏర్పడుతుంది.




# మోరాంచ బాధితులకు గృహోపకరణాల పంపిణీ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

గత నెలలో కురిసిన వర్షాలతో పూర్తిగా నీటిమయమైన భూపాలపల్లి మండలం మోరాంచపల్లి గ్రామ ప్రజలకు సోమవారం గ్రామ పంఆచయతీ వద్ద గృహోపకరణాలను డాక్టర్ రెడ్డీస్(హైదరాబాద్), సిఎస్ఆర్ సహకారంతో గ్రామ ప్రజలకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడారు. గత నెలలో వరదల వల్ల నష్టపోయిన మోరాంచపల్లి గ్రామస్థులకు సియెస్ఆర్ ప్రతినిధులతో మాట్లాడి రూ.20లక్షల విలువ చేసే గృహోపకరణాలు కొనుగోలు చేసి బాధితులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా, స్వచ్ఛంధ సేవ సంస్థల ద్వారా వారు ఎంత ఇచ్చిన అవి మీకు




అందజేస్తామని కలెక్టర్ అన్నారు. ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..రెడ్డి ల్యాబ్స్, సిఎస్సార్ నుండి 20లక్షల విలువ చేసే గృహోపకరణాలు కొనుగోలు చేసి బాధితులకు ఇవ్వడం చాలా అభినందనీయమని ఈసందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే 2, 3రోజుల్లో ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు తాము స్వయంగా అందజేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో టియెస్ ఐజిటి ప్రతినిధి అర్చన సురేష్, డాక్టర్ రెడ్డీస్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్‌లకు శిక్షణ కార్యక్రమం

కోల్‌బెల్ట్, సెప్టెంబర్04, ప్రభాతవార్త




భూపాలపల్లి ఏరియాలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో సోమవారం ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్‌లకు శిక్షణ కార్యక్రమంను సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం 12 రోజుల పాటు సాగుతుందని, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి గనిలో విధులు నిర్వహిస్తున్న మైనింగ్ సర్దార్, ఓవర్‌మెన్‌లకు, మెకానికల్ ఫోర్‌మెన్, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్‌లకు వారి నైపుణ్యతను పెంచటం కోసం సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ వివరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, అధికారులు జిఎల్ ప్రసాద్, మహేశ్‌కుమార్, రామక్రిష్ణారెడ్డి, బి చందర్‌రావు, ఆంజేయులు, రమేష్‌కుమార్ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్

కోల్‌బెల్ట్, సెప్టెంబర్04, ప్రభాతవార్త




భూపాలపల్లి ఏరియాలో గైర్హాజర్ అవుతున్న కార్మికులకు సోమవారం సింగరేణి యాజమాన్యం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏరియాలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జీఎం బళ్లారి శ్రీనివాసరావు హాజరై కార్మిక కుటుంబాలతో గైర్హాజర్ అవుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. విధులకు సక్రమంగా హాజరు కావటం వలన కార్మికుల కుటుంబలు ఆర్థికంగా దోహదపడుతుందని, గైర్హాజర్ వలన ఉద్యోగం పోవటం వలన ఎంతో నష్టపోతారని వివరించారు. సింగరేణిలో ఉద్యోగం రావటం అదృష్టంగా భావించాలని, విధులకు హాజరై రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బి వెంకటయ్య, జోతి, డిజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డివైపిఎం హరిప్రసాద్, బి శ్యాంప్రసాద్, సేవా సెక్రటరీ లక్ష్మి, గనుల వెల్ఫేర్ ఆఫీసర్‌లు శ్రావన్, సాధన్, సాయిక్రిష్ణ, సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులపై సీఎండీ సమీక్ష

కోల్‌బెల్ట్, సెప్టెంబర్04, ప్రభాతవార్త

సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ సోమవారం ఓపెన్‌కాస్టు గనుల పనితీరుపై అన్ని ఏరియాలకు చెందిన జనరల్ మేనేజర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఏరియాల వారిగా ఓపెన్‌కాస్టుల పనితీరు, నిర్ధేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత, తీసుకోవలసిన చర్యలు, చేపట్టవలసని ప్రణాళికలు, కొత్త గనులకు భూసేకరణ, ప్రాజెక్టుల విస్తరణ, ఆర్అండ్ఆర్ మరియు కొత్త ప్రాజెక్టుల విషయాలను అడిగి తెలుసుకున్నారు. భూపాలపల్లి ఏరియాకు చెందిన యంత్రాల పనితీరు, షిప్టుల వారిగా ఉత్పత్తి అవసరమైన మ్యాన్ పవర్ తదితర అంశాలపై జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుతో సమీక్ష జరిపారు. రక్షణ, తదితర అంశాలపై సీఎండీ దిశానిర్ధేశం చేశారు. ఈ సమీక్షలో ఏజిఎం జోతి, డిజిఎం కవీంద్ర, ఏజంట్ వెంకటేశ్వర్‌రావు, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్, సర్వే అధికారి రాజగోపాల్, ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం పాల్గొన్నారు.

## 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకే సారి చెల్లించాలి

కోల్‌బెల్ట్, సెప్టెంబర్04, ప్రభాతవార్త




సింగరేణి కార్మికులకు 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకే సారి వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. 11వ వేజ్‌బోర్డుకు సంబందించిన 23 మాసాల ఏరియర్స్‌ను ఒకే సారి చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు భూపాలపల్లి ఏరియాకు చెందిన ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరి గంగసారపు శ్రీనివాస్, నూకల చంద్రమౌళి, ఆసీఫ్‌పాష, తోట రాంచందర్, పెద్దినేని నారాయణ, గోవిందుల తిరుపతి, కృష్ణమూర్తి, అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగని పశువుల సంచారం

**-ఏమాత్రం ఏమరుపాటుగా వ్యవహరించినా ప్రమాదానికి గురి కావల్సిందే**

మణుగూరు రూరల్,సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి సురక్షాబస్టాండ్ నుండి ప్రభుత్వ వంద పడకల హాస్పటల్ వరకు పశువులు యథేచ్ఛగా సంచరి స్తున్నాయి. ప్రదానంగా సురక్షా బస్‌స్టాండ్ సెంటర్,తెలంగాణ చౌరస్తా,పెట్రోల్ బంక్,అంబేడ్కర్ సెంటర్,సాయిబాబా గుడి ప్రాంతాల్లో రాత్రి,పగలు తేడా లేకుండా రోడ్డుకు అడ్డంగా వీటి సంచారం సాగుతోంది. ఏమాత్రం ఏమరుపాటుగా వ్యవహరించినా ప్రమాదానికి గురి కావల్సిందే.. ఇప్పటికే పలు చోట్ల ప్రమాదాలు జరిగి మూగజీవాలు మృత్యువాత పడగా,పలువురు వాహనదారులు గాయాలతో ఆసుపత్రుల బాట పట్టారు. కొంతమంది ఆవులను,గేదెలు,ఆంబోతులను విచ్చలవిడిగా రోడ్డుపైకి కావాలనే వదిలేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పశువులను రోడ్లపై వదలకూడదంటూ హెచ్చరికలు జారీ చేసినా సంబంధిత యజమానుల్లో ఎటు వంటి మార్పు కనిపించడం లేదు. మూగజీవాల సంచారం వాహనదారులను బెంబేలెత్తిస్తోంది. ఆవులను రోడ్డు మీద వదిలేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.



## ఆర్‌ఎంపీలు తప్పుడు వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండలంలోని ఆర్‌ఎంపీలు తప్పుడు వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డాక్టర్ దుర్గ నరేష్ హెచ్చరించారు.సోమవారం మండల పరిధిలోని గ్రామీణ వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ,మలేరియా వంటి వ్యాధులకు ఆర్‌ఎంపీలు వైద్యం చేస్తూ విచ్చలవిడిగా యాంటి బయటిక్ మందులను రోగులకు ఇస్తూ ప్రజల ప్రణాలతో చెలగాట మాడుతున్నారని అటువంటివారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఎలాంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా ప్రాక్టిస్ చేస్తున్న కేంద్రాలను సీజ్ చేస్తామని తమకు ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయని అన్నారు.ప్రాథమిక వైద్యం వరకు పరిమితమయ్యేవారిని చూసిచూడనట్లు వ్యవహరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక,స్థానిక ఎస్ఐ రాజారాం మండలంలోని గ్రామీణవైద్యులు పాల్గొన్నారు.

## గని వద్ద సీఐటియు నిరసన ప్రదర్శన

కోల్‌బెల్ట్, సెప్టెంబర్04, ప్రభాతవార్త



ఎంవిటిసిలలో రిటైర్డ్ మైనింగ్ ఉద్యోగులకు నియమించటాన్ని ధరఖాస్తులను ఆహ్వానిస్తూ సింగరేణి యాజమాన్యం నిర్ణయించటం పట్ల సీఐటియు భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆద్వర్యంలో ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గనుల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంను చేపట్టారు. నాయకులు వెంకటేశ్వర్లు, చింతల రాజు, మహేందర్, ప్రవీణ్‌కుమార్, ఆర్ విరావు, మహేందర్, రాజ్‌కుమార్, సాధిక్, ఓఎస్ఎన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ ఇవ్వాలని వినతి

జూలూరుపాడు, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కొత్తగూడెం అసెంబ్లీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా లేదా ఖమ్మం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని సతీష్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అన్నివర్గాలకు సమన్యాయం



**మహబూబాబాద్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ అన్నివర్గాలకు సమన్యాయం చేస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకురుస్తున్న గొప్ప సిఎం కేసీఆర్ అని కొనియాడారు. సిఎం కేసీఆర్ రైతుపక్షపాతి అని అనేక రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. గత పాలకులు ఎవరు చేయని అభివృద్ధిని సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేళ్లలోనే చేసి చూపించారన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీలో అగ్రస్థానంలో నిలుబెడుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్పిటిసి, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**మహబూబాబాద్, సెప్టెంబర్04, ప్రభాతవార్త**



ప్రజావాణిలో వచ్చే పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించారు. ఇందులో భాగంగా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన మెరుగు కిరణ్ దళితబంధు పథకం వర్తింపచేయాలన్నారు. కేసముద్రం మండలం తిమ్మంపేట గ్రామ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని ఉన్నతాధికారులు ఆకస్మికంగా పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని చరణగౌడ్, చందు, తరుణ్‌లు విజ్ఞప్తి చేశారు. ప్రజావాణిలో మొత్తంగా 118ధరఖాస్తులు అందాయని వాటి పరిష్కారం కొరకు సంబందిత అధికారులను ఆదేశించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసీఈవో రమాదేవి, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్‌ను రెగ్యులర్ చేయాలి



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ను రెగ్యులర్ చేసి కనీస వేతనంగా రూ. 26వేలు అందించాలని సిఐటియు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శులు స్నేహబిందు, ఎల్.ఆర్ ఈశ్వరిలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 11న అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై రాష్ట్రవ్యాప్త సమ్మెకు వెళ్తునట్లు సోమవారం జిల్లా కలెక్టర్, డిడబ్ల్యూవోలకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 40సంవత్సరాలకు పైగా అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న టీచర్స్, హెల్పర్స్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పనిబారం పెంచుతూ సంబందం లేని పనులను కూడా అప్పగిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలలో జరుగుతున్న కనీస సౌకర్యాలు కూడా తెలంగాణ రాష్ట్రంలో అమలుకావలేట్లేదని వారు విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్వాడీ వర్కర్ పేరుని టీచర్‌గా మార్పు చేశారు కాని అంగన్వాడీల జీవితాల్లో ఏ మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడీల సమస్యలపై పరిష్కారానికి చోరవ చూపాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త సమ్మెకు వెళ్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, అంగన్వాడీ సిఐటియు, ఎఐటియుసి జిల్లా నాయకులు బానోతు సరోజ, తిరుపతమ్మ, చిర్ర లక్ష్మినర్సమ్మ, రజియా, భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్న ఆదిల్‌పాషా

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

మహబూబాబాద్‌నియోజకవర్గ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.డి ఆదిల్‌పాషా త్వరలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు మురళీనాయక్‌ల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారని ఆదిల్‌పాషా తెలిపాడు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమ యంలో మహబూబాబాద్‌లో అనేక పోరాటాల్లో ముందుండి పోరాడిన వ్యక్తినని అన్నారు. రాష్ట్రం ఆవిర్భావించాక టిఆర్ఎస్ పార్టీలో నాకు ఎలాంటి సముచిత స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 9సంవత్సరాల నుండి ఎదురుచూసి చూశానని పార్టీలో పనిచేసినందుకు నాకు ఎలాంటి గౌరవం పార్టీలో ఇవ్వట్లేదనే తీవ్ర మనస్థాపంతో ఉన్నానని తెలిపారు. ఉద్యమానికి సంబందం లేని వారికి అనేక పదవులు కట్టబెట్టారని ఆరోపించాడు. ఉద్యమ సమయంలో పలుమార్లు జైలు జీవితాన్ని కూడా గడిపానని గుర్తుచేశాడు. నాఅనుచరులతో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయం మేరకు మనను అవమానించే వారి దగ్గరకంటే మనను అభిమానించే వారిదగ్గరకే వెళ్దామని అనుచరవర్గం కోరినట్లుతెలిపాడు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే ఆధరణ ఎక్కు వగా ఉందని కాంగ్రెస్ పార్టీ అయితే కార్యకర్తలను, నాయకులకు అండగా ఉంటుందని గ్రహించి అనుచరుల కోరిక మేరకు అనుచరులతో కలిసి వారంరోజుల్లో కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిపారు.

## మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలి



**మహబూబాబాద్, సెప్టెంబర్04, ప్రభాతవార్త**

మున్సిపాలిటి అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలో ఉన్న పందులను ఇతర ప్రాంతాలకు తరలించే క్రమంలో పందుల పెంపకం దారులు అడ్డుకోవడంతో స్వయంగా చైర్మన్ వచ్చి వారితో మాట్లాడారు. పందుల పెంపకందారులు పందులను పట్టణ వీదులో పెంచకుండా ఇతర ప్రాంతాల్లో పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలని ఇకపై పందులను పట్టణంలో వదిలితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన ధరలను తగ్గించాలి

**మరిపెడ, సెప్టెంబర్04, ప్రభాతవార్త**

పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ(ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికి అఖిలభారత స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా నేటికి పెంచిన ధరలు తగ్గించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కరోన సమయంలో అనేకమంది ఆహారం దొరక్క, ఉపాధి లేక జీవిన విదానం అల్లకోల్లోలం అయిన సమయంలో అధాని సంపద 10రెట్లు ఎలా ఎక్కువగా పెరిగిందని దుయ్యబట్టారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం పెదలను దొచి కార్పోరేట్ శక్తులకు పెడుతుందని ఆరోపించాడు. ఇంత జరుగుతున్నా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క మాట



మాట్లాడకపోవడం మోడీ పాలనను సమర్ధించినట్లే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర వెంకన్న, కొండ ఉప్పలయ్య, జినక సైదులు, రామ్మూర్తి, కొండయ్య, వెంకన్న, పూలమ్మ, ఉప్పలమ్మ, మాధవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత మండలంగా తీర్చిదిద్దాలి




**మరిపెడ, సెప్టెంబర్04, ప్రభాతవార్త**

మరిపెడ మండలాన్ని అంధత్వ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు సహకరించాలని మండల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కందాల ప్రవీణ్ అన్నారు. సోమవారం మండలంలోని పిహెచ్‌సి వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నిదానాల్లోకెల్లా నేత్రదానం చాలా గొప్పదన్నారు. కంటి సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యపరీక్షలు నిర్వహించుకొని సకాలంలో మందులు వాడాలన్నారు. దేహంలోని అన్ని అవయవాల కంటే కండ్లు అతి ప్రధానమైనవని కంటిచూపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో కృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మికుమారి, ఆశవర్కర్లు, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త**

గిరిజన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్ మండి పడ్డాడు. సోమవారం ఆంగోతు వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రశాంతంగా ఉన్న గిరిజన తెగల మద్య కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వైశమ్యాలు సృష్టించి ఘర్షణలకు దారితీస్తున్నారని అన్నారు. అటవీసంపదను కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రప్రభుత్వం గత పార్లమెంట్ సమావేశాల్లో



అటవీసంరక్షణ చట్టం2023ను తీసుకొచ్చిందన్నారు. దీనివల్ల అడవులపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాదిమంది గిరిజనులు అడవులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. జిల్లాకేంద్రంలో గిరిజనులు, పేదలు వేసుకున్న ఇంటి స్థలాల్లో వారికే హక్కులు కల్పించి హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ వెంకన్న, భూక్య హరి, మాలోతు కిషన్, సీతారాంనాయక్, శాంతికుమార్, కిషన్, సర్పంచ్ సరోజ, జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య, దుడ్డెల రాంమూర్తి, సాయికుమార్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

మండలం నాగాయపల్లి గ్రామంలో సోమవారం పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపి, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు. కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధిచిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తులు సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 35 మందిని రిఫర్ రాశారు. వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి. ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ షరీఫ్, డాక్టర్లు హరి, మనీష్, ప్రయాంక, మంజుల, మార్కెటింగ్ ఇంచార్జీ కుమార స్వామి చేరాలు పాల్గొన్నారు.

# మానుకోట గడ్డపై బిజేపిని గెలిపించాలి



ఇనుగుర్తి,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజల అశీస్సులతో మానుకోట మానుకోట గడ్డపై బిజేపి జెండా ఎగురడం ఖాయమని బిజేపి జాతీయ కార్యవర్గసభ్యులు గరికపాటి మోహన్‌రావు అన్నారు.పల్లెపల్లెకు బిజేపి,ఇంటింటికి హుస్సెన్‌నాయక్ పేరుతో చేపట్టిన ప్రజా అశీర్వాధ యాత్రను శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేసిన ఈ యాత్రకు ముఖ్య అతిదులుగా పార్టీ జాతీయ నేత గరికపాటి మెహన్‌రావు, అసెంబ్లీ ఇంచార్జీ మాజీ ఎంపి చాడ సురేష్‌రెడ్డి జెండాను ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గిరిజన ముద్దుబిడ్డ హుస్సెన్‌నాయక్ ప్రజల మధ్య తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం చేపట్టిన ఈ యాత్రను అభినందిస్తున్నామన్నారు. గతంలో దేశంలో జమిలి ఎన్నికలు జరిగాయని,ఈ సారి జెమిలి ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్రప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకుంటూ తనను గెలిపిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రామచందర్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు దేవరాజ్, బిజేవైఎం రాష్ట్ర నాయకులు మదన్‌లతోపాటు పలు మండలాల అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి

పెద్దవంగర, సెప్టెంబర్04, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్రఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని దంతాలపల్లి సతీష్‌కు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.49వేల చెక్కును అందజేశారు. అనంతరం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఇటీవల యాదవులకు మంజూరైన 12యూనిట్ల గొర్రెలను వారికి పంపిణీ చేశారు. సిఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్నివర్గాలకు సమన్యాయం చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, బానోత్ వెంకన్న, మల్లిఖార్జునచారి, కుమారస్వామి, ఊసయ్య, బొల్లు కుమారస్వామి, సతీష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

**- హస్తం పార్టీలోకి 50 కుటుంబాలు**

**-ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పాయం, డీసీసీబీ అధ్యక్షులు తుళ్లూరి**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :

మణుగూరు మున్సిపాలిటీలో పినపాక మాజీఎమ్మెల్యేచ కాంగెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యల ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగా శ్రీశ్రీనగర్, సుందరయ్యనగర్, వినాయకనగం, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతి గడపకు పాదయాత్రగా వెళ్లి హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ గురించి ప్రజలకు వివరించారు. తొలుత ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలు అనేక రకాల సమస్యలు వారి దృష్టకి తీసుకురావడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కారం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేన్స్‌కు ఆకర్షితులై ఆయా గ్రామాల్లో 50 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారు కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## నేడు బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :

ఈనెల 5న మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 8గంటలకు పినపాక నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సమావేశాన్ని నిర్వహించన్నుట్లు నియోజకవర్గం బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అన్ని మండలాల సోషల్ మీడియా అధ్యక్షులు, ముఖ్యమైన సోషల్ మీడియా వారియర్స్‌తో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతారన్నారు. అన్ని మండలాల సోషల్ మీడియా వారియర్స్ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇంటింటికి బీఆర్ఎస్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04 :

మణుగూరు మండల, పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి బీఆర్ఎస్ అనే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పలు గ్రామాల్లో పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఏకలవ్యులకు ఎమ్మెల్యే టికేట్ కేటాయించాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మానుకోట శాశన సభ్యులుగా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీనుండి ఎరుకుల (ఏకలవ్య)సామానిక వర్గానికి టికేట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకలవ్య సంఘం రాష్ట నాయకులు రాయరపు సాంబయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్‌కు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రేస్‌పార్టీ ఇటీవల ప్రకటించిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లో ఎస్టీలమైన ఎరుకుల కులానికి సైతం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంపై తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎరుకల (ఏకలవ్య)లకు 6నియోజవర్గాల్లో ఎక్కడైనా ఒక్క టికేట్ కేటాయించాలని కోరుతున్నామని,ఈ క్రమంలో ఇటీవల గాంధీభవన్‌లో తాము ప్రత్యేక రుసుం చెల్లించి మహబాద్‌నుండి పోటీ చేస్తామని ధరఖాస్తు చేసుకున్నామ న్నారు.ఈ క్రమంలో మహబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీచేయడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని,వచ్చేది కాంగ్రేస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్యులు ఐలయ్య,దాసరి మహేష్,భారతమ్మ, ప్రకాష్,అర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## డోర్నకల్‌లో బిజేపి జెండా ఎగురవేస్తాం

నర్సింహులపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



రాబోవు ఎన్నికల్లో బిజేపి జెండా ఎగురవేయడం ఖాయమని బిజేపి రాష్ట్ర గిరిజనమోర్చా కార్యవర్గ సభ్యులు,జిల్లా నాయకులు బానోతు ప్రభాస్ నాయక్ అన్నారు. సోమవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ నియోజవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్దిగా పోటీ చేయడానికి అభ్యర్దులు ఉంటే నమోదు చేసుకోవాలనే పిలుపు మేరకు తాను హైద్రబాద్‌లోని పార్టీ కార్యాలయంలో తమ పేరుతో ఎమ్మెల్యేగా నిలపడటానికి ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పార్టీ పెద్దల అశీస్సులతో తనకు అవకాశం వస్తుందని,నియోజకవర్గాన్ని అదర్శవంతగా తీర్చిదిద్దుతామని,డోర్నకల్‌లో గెలుపు బిజేపిదేనని అశాభవం వ్యక్తం చేశారు. నాయకులు వెంకట్‌రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు అవకాశం కల్పించాలి

తొర్రూరు,సెప్టెంబర్ 04,ప్రభాతవార్త

పాలకుర్తి నియోజకవర్గంలో రానున్న సాధారణ సార్వత్రిక ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర్ అయ్యప్ప రెడ్డి అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసే ఆశావహుల నుంచి గాంధీ భవన్లో దరఖాస్తులు స్వీకరించగా పాలకుర్తి నియోజకవర్గం నుంచి తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని అన్నారు.యావతకు అశకాశం కల్పిస్తే గ్రామీణ సమస్యలు,ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనపై పనిచేసే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.పాలకుర్తి టికెట్ కోసం ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారని,ఎవరికి బీఫామ్ ఇచ్చినా పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామన్నారు.

## పెద్దవంగర కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

పెద్దవంగర, సెప్టెంబర్04, ప్రభాతవార్త



పెద్దవంగర గ్రామ కాంగ్రెస్ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ తెలిపారు. గ్రామపార్టీ అధ్యక్షునిగా గద్దల ఉప్పలయ్య, వర్కింగ్ అధ్యక్షునిగా ముద్దసాని రవి, ప్రధాన కార్యదర్శిగా కందుల యాకరాజు, ఉపాధ్యక్షునిగా సోమిరెడ్డి, కోశాధికారిగా మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా వీరన్న, బేగయ్య, సంపత్, వెంకన్న, రాజు, వెంకన్న, గుంశావలిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర సంజీవరావు, యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, వినోద్, చంద్రయ్య, అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



2015 నుండి ఎస్ఎస్ఏలో బాగంగా విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,పనికితగ్గ వేతనం ఇవ్వాలని పిఅర్‌టియు, డిటిఫ్, యుటిఎఫ్, టిపిటిఎఫ్ ఉపాద్యాయ సంఘాల మండల అధ్యక్ష,కార్యదర్శులు సోంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి,రాకేష్‌కుమార్, రాజు,జంపయ్య,బాలు నాయక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉపాద్యాయ సంఘాల సమావేశం నిర్వహించి, స్థానిక ఎంఈఒ గుగులోతు రాముకు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....2015నుండి మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఎంఐఎస్ కోఆర్డీనేటర్లుగా,సిఅర్‌పిలుగా,కంప్యూటర్ అపరేటర్లుగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికి ప్రభుత్వ భద్రత లేకపోవడంతోపాటు పనితగ్గ వేతనం లేకపోవడంతో ఆయా కుటుంబాలు ఇబ్బందులకు గురౌతున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.

# కాంగ్రెస్ అంటే కమిట్‌మెంట్ ఉన్న పార్టీ..

**త్వరలో బిసి డిక్లరేషన్‌పై కూడా ప్రకటన**

**బలరాంనాయక్ ఎవరికి అన్యాయం చేయలేదు**





**గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

'కాం గ్రెస్ పార్టీ అంటే కమిట్‌మెంట్ ఉన్న పార్టీ...ప్రజలకు ఏ హామీ ఇచ్చినా అది తప్పక నెరవేర్చి తీరుతుంది...కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నష్టపోయిన వారు లేరు..మళ్లీ అధికారంలోకి వస్తే తాజాగా ప్రకటించిన డిక్లరేషన్లన్నీ అమలు చేసి చూపిస్తుంది' అని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. గూడూరులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఆయన పలువురు ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో బలరాంనాయక్ మాట్లాడారు. కాం గ్రెస్ పాలనలోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధించిందని, అన్ని వర్గాల సంక్షేమం కొరకు రాష్ట్రంలో విద్య, వైద్య పరమైన పథకాలు అమలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆర్‌టిఐ, ఆర్‌ఓఎఫ్ఆర్, ఉపాధిహామీ చట్టాలు తెచ్చింది కాంగ్రెస్‌పార్టీ కాదా అన్నారు. రైతుల ముఖాలపై చిరునవ్వు చూడాలని ఆశిస్తున్న పార్టీ కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనని, అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల పంట రుణాల మాఫీ చేయడం తథ్యమని అన్నారు. మహిళ, యూత్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లను ప్రకటించిన కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌ను కూడా ప్రకటించనుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన తెలంగాణా రాష్ట్రంలో అధికారం చెలాయిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత, గిరిజనులకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో నెరవేర్చలేకపోయిందని ఆరోపించారు. ఇలాంటి పాలకులను తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్‌పార్టీయేనని, 70 స్థానాల్లో విజయకేతనం ఎగురవేస్తుందని బలరాంనాయక్ ధీమా వ్యక్తం చేసారు. చట్టసభల్లో చేసిన చట్టాలకు ఒక కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కట్టుబడి ఉంటుందని, క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా చట్టాలను అమలు చేసే దమ్ము తమ పార్టీకి మాత్రమే ఉందన్నారు. పార్టీ కొరకు ప్రాణత్యాగం చేసిన చరిత్ర ఉన్న నేతలను కలిగిఉన్న కాంగ్రెస్‌పార్టీ దేశ అభివృద్ధికి కృషి చేసిందన్నారు. ఆనాడు రాజీవ్‌గాంధీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని తెచ్చి డిజిటల్ రంగంలో దేశానికి ప్రపంచ గుర్తింపు తెస్తే ఈనాడు దేశాన్నాంతా ఒక తాటిపైకి తెచ్చే లక్ష్యంతో అదే కుటుంబానికి చెందిన రాహుల్‌గాంధీ కనాల్యకుమారి నుండి కాశ్మీర్ వరకు హాత్‌సేహాత్ జోడో నినాదంతో పాదయాత్ర చేసి దేశ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బయటి ప్రపంచానికి తెలియజేసారన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్‌లు లోపాయికారి దోస్తానా కొనసాగిస్తున్నాయన్నారు. మహబూబాబాద్ అసెంబ్లీ స్థానానికి సంబంధించి పార్టీ టికెట్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారని, రాష్ట్రంలో పార్టీ ఇంకా ఎవరికి టికెట్లు ప్రకటించలేదని అన్నారు. బలరాంనాయక్ ఎవరికి అన్యాయం చేయలేదని, అలా అని ఎవరైనా నిరూపిస్తే తాను ఎమ్మెల్యేగానే పోటీ చేయనని అన్నారు. తనపై దుష్ప్రచారానికి పాల్పడడం సరైంది కాదన్నారు. డబ్బుల విషయంలో గత ఎన్నికల్లో ఇద్దరుముగ్గురిని నమ్మి మోసపోయానన్నారు. పార్టీ కార్యకలాపాలకు ఇప్పటివరకు కూడా డబ్బు వెచ్చించేది తానేనన్నారు. ఎంపిగా, కేంద్రమంత్రిగా తాను మానుకోట ప్రాంత అభివృద్ధికి కృషి చేసానని, కబ్జాలకు పాల్పడలేదని అన్నారు. ఇదిలా ఉండగా వేదికపై ఉన్న నాయకులందరు మాట్లాడుతూ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపుకు సంఘటితంగా కృషి చేయాలని, రెబల్స్‌గా తెరమీదికి వచ్చే వారిని తరిమి కొట్టాలని అన్నారు. సమావేశానికి ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు కత్తి స్వామి, టిపిసిసి కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, మాజీ పిసిసి సభ్యుడు దస్రు నాయక్, యాదవరెడ్డి, గణపురపు అంజయ్య, వెంకన్న, వేం వాసుదేవరెడ్డి, యాకుబ్‌పాషా, వేం శ్రీనివాస్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎండి రసూల్, చంటి స్వామి, కన్నెబోయిన వెంకన్న, శివరాత్రి సంపత్, మండల మల్లేష్‌లతో పాటు మహబూబాబాద్, కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## పంచాయతి కార్యదర్శికి సన్మానం



**గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

గత నెల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ పంచాయతి కార్యదర్శిగా అవార్డు పొందిన మండలంలోని ఏపూరు గ్రామపంచాయతి కార్యదర్శి (జెపిఎస్) రజితను సోమవారం సన్మానించారు ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, ఇంచార్జి ఎంపిడిఓ కరణ్‌సింగ్‌ల చేతుల మీదుగా రజితను సన్మానించారు. అవార్డు ద్వారా లభించిన గుర్తింపును నిలుపుకోవడానికి గ్రామానికి సేవలందించడంలో మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. సన్మాన కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీం, ఇసి బన్సీలాల్, పంచాయతి కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం


**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**పరకాల,ప్రభాతవార్త:**



గ్రామాల అబివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం ఆత్మకూర్ మండలంలోని పెద్దాపూరం గ్రామంలో రూ.80 లక్షలతో గ్రామంలో పూర్తి చేసిన సీసీ రోడ్లతో పాటు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభం చేసి మహిళా కమ్యూనిటి భవనం నిర్మాణ పనులు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోని వచ్చిన తర్వాత గ్రామాలు,పట్టణాల రూపు రేఖలుమారి పోయాయని గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిదులు మంజూరు చేస్తున్నదని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు.ఇతర పార్టీ నాయకులు కూడా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.దశల వారిగా అభివృద్ధి పనులను పూర్తి చేసి సమస్యలే లేని గ్రామాలుగా తీర్చి దిద్దడానికి కట్టుబడి ఉంటానన్నారు.అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన అందరికి దక్కేలా సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. ముఖ్య మంత్రి చొరవతో తెలంగాణ అన్ని అంశాల్లోనూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు.గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు.ప్రజల సంక్షేమమే ద్యేయంగా సీఎం కేసీఆర్ పరిపాలనా కొనసాగిస్తున్నారని ప్రజల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అసత్యపు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాలను తగిన శాస్త్రి ప్రజల చేతుల్లో తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో బూత్‌లు ఏర్పాటు చేయాలి




**కేసముద్రం/కేసముద్రం రూరల్, సెప్టెంబర్04, ప్రభాతవార్త**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాలలో ప్రజలకు పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని సింగిల్‌విండో వైస్‌చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సోమవారం కేసముద్రం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అమినాపురం గ్రామపంచాయతీ పరిధికి చెందిన 85,86 బూత్‌లలో 86వ బూత్‌ను అమీనాపురం నుండి3 కిలోమీటర్ల దూరంలో ఉన్న సప్పిడి గుట్ట పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లుగా ఓటరు లిస్టులో ఉందని దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందన్నారు. ఈ బూత్‌లో అమీనాపురం గ్రామానికి చెందిన 750 మంది ఓటర్లు ఉన్నారని, ఇది గమనించకుండా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2 కిలోమీటర్లు దాటితే కొత్త పోలింగ్‌బూత్ ఏర్పాటు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ అధికారులు మెజారీటి ఓటర్లకు ఇబ్బంది కలిగే విదంగా బూత్‌ను ఏర్పాటు చేయడం శోచనీయంగా ఉందన్నారు. వెంటనే సంబందిత అధికారులు పునరాలోచించి ప్రజలకు అందుబాటులో బూత్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామపార్టీ అద్యక్షుడు సామ సుధాకర్‌రెడ్డి, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు ఆరిద్రపు కుమార్, లింగాల నేతాజీ, జలందర్, నాగమల్లు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా జవహర్‌లాల్ దరఖాస్తు

**టికెట్ ఇస్తే తప్పక గెలుస్తానని ధీమా**

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :**



ములుగు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశిస్తూ సోమవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ దరఖాస్తు చేసుకున్నారు. ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హైదరాబాద్ వెళ్లి పలువురు రాష్ట్ర, జాతీయ నాయకుల ఆశీర్వాదం తీసుకున్నారు. పార్టీ ఆదేశానుసారం ములుగు నియోజకవర్గం బరిలో ఉండేందుకు సిద్ధమయ్యారు ఇటీవల ములుగు జిల్లా క్షేత్రస్థాయి నుంచి భారతీయ జనతా పార్టీ బలోపేతం కావడంతో పాటు కాంగ్రేస్, బిఆర్ఎస్ పార్టీల నుంచి కోయ సామాజిక వర్గం వారికి టికెట్ ప్రకటించడంతో ఈసారి లంబాడా సామాజిక వర్గం నుంచి తనకు టికెట్ ఇస్తే ఖచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. స్వయంకృషితో ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగిన జవహర్ లాల్ నిత్యం గ్రామాల్లో తిరుగుతూ ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు సుపరిచితుడైన జవహర్ లాల్ కు టికెట్ వస్తుం దని ఆయన సన్నిహితులు అంటున్నారు. దరఖాస్తు సమర్పించడానికి వెళ్లిన వారిలో పార్టీ అభి

# రహదారికి మరమ్మత్తులేవీ!

## తాత్కాలిక చర్యలతోనే చేతులు దులుపుకున్న వైనం

## చినుకు పడితే అధ్వాన్నంగా జాతీయ ప్రధాన రహదారి

## మోరంచపల్లి బ్రిడ్జి మీదుగా రాకపోకలకు ఇబ్బందులు

## దృష్టి సారించని అధికారులు, పాలకులు

**భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త:** వరదలో తెగిపోయిన రోడ్డుకు మోక్షం కలగడం లేదు. వర్షం పడితే గుంతలమయంగా మారి అద్వాన్నంగా మారుతోంది. తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి బ్రిడ్జితో పాటు రహదారి జూలైలో కురిసిన భారీ వర్షానికి రోడ్డుఅంతా పూర్తిగా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి రెండు రోజుల పాటు తాత్కాలిక చర్యలు చేపట్టి రహదారి రాకపోకలకు సరి చేశారు. అయితే, అప్పటి నుంచి తేలికపాటి వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో గత రెండు రోజుల కిందట కురిసిన భారీ వర్షానికి మోరంచపల్లి జాతీయ ప్రధాన రహదారి అద్వాన్నంగా మారింది. భారీ గుంతలు ఏర్పడి వర్షపునీరు చేరడంతో రాకపోకలు సాగించే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షం మరల అధికంగా పడితే తెగే పరిస్థితి కూడా ఉండటంతో వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు గానీ, పాలకులు గానీ శాశ్వత మరమ్మత్తు చర్యల ప్రస్తావనే తీసుకరావడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రహదారి మీదుగా నిత్యం వేలాధి సంఖ్యలో లారీలు, బస్సులు, ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలతో పాటు ఇతరత్రా అన్ని రకాల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో రహదారి గుంతలమయంగా ఏర్పడటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు గానీ, జిల్లా యంత్రాంగం గానీ, పాలకులు గానీ దృష్టి సారించి రహదారికి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది.





# రాజయ్య చూపు కాంగ్రెస్ వైపు..??

## దామోదరతో తాటికొండ భేటీ.. !

## కాంగ్రెస్‌లోకి వెళ్తరా..?

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా బీఆర్ఎస్‌లో టికెట్ దక్కని ఆశావహుల ప్రత్యామ్నాయాలు చూసుకుంటున్నారు. వీరిలో మెజార్టీ మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అవుతుండగా బీజేపీ వైపు అంతంత మాత్రమే. తాజాగా బీఆర్ఎస్ నేత, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నేత దామోద రాజనర్సింహాతో భేటి కావడంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. సోమవారం వరంగల్‌లోని నయీంనగర్‌లో జరిగిన ఎస్సీ సమావేశంలో ఇద్దరు నేతలు కలుసుకున్నారు. కాగా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. వచ్చే తెలంగాణ ఎన్నికల కోసం ఇక్కడ సిట్టింగ్‌గా ఉన్న రాజయ్యను కాదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి కేసీఆర్ అవకాశం కల్పించారు. అయితే దీనిని రాజయ్య జీర్ణించుకోలేకపోతున్నారు. నిత్యం కడియంను ఏదోరకంగా టార్గెట్ చేస్తున్నారు. తాజాగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో రాజయ్య మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్‌లో సొమ్మొకడిది సోకొకడిదిగా అన్నట్లుగా పరిస్థితి మారిందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ కాకుండా ఎవరు అడ్డుపడ్డారో అందరికి తెలుసునని రాజయ్య వ్యాఖ్యానించారు. మేం చేసిన పనులను తామే చేశామని చెప్పుకునే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎక్కడో ఉండి ఇక్కడ పనులు చేశామని చెప్పుకోవడం సరైంది కాదన్నారు. ఈ పరిణామాలు చూస్తుంటే రాజయ్య కాంగ్రెస్‌లోకి వెళ్లడం ఖాయమని పలువురు చర్చించుకుంటున్నారు.



# 15న కట్టుదిట్టంగా టెట్ పరీక్షల నిర్వాహణ

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

## భూపాలపల్లిలో 2599 అభ్యర్థుల కోసం 6పరీక్ష కేంద్రాల ఏర్పాటు

## పరీక్షీ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు

## ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పన

## టెట్ పరీక్షల నిర్వహణపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

ఈనెల 15న జిల్లాలో టెట్ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం ప్రగతిభవన్‌లో టెట్ పరీక్ష నిర్వహణపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడారు. టెట్ పరీక్షల నిర్వహణ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 15న ఉదయం 9:30నుంచి 12గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2:30నుంచి 5గంటల వరకు రెండవ పేపర్ ఉంటుందని కలెక్టర్ అన్నారు. టెట్ పరీక్షల కోసం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 6పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అందులో ప్రభుత్వ జూనియర్ కళశాల, సంఘమిత్ర పిజిడి డిగ్రీ కాలేజ్, శ్రీచైతన్య పీజీ డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కళశాల, తేజస్విని(గాంధీ)జూనియర్ కళశాల, జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశామని ఉదయం నిర్వహించే మొదటి పరీక్షకు 1421మంది అభ్యర్థులు, మధ్యాహ్నం నిర్వహించే రెండవ పరీక్షకు 1178మంది అభ్యర్థులు హాజరువుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ షాపులు మూసీ వేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఫస్ట్ ఎడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని వైద్యాఆరోగ్య శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద త్రాగునీటి సౌకర్యం ఉండేవిధంగా ఉండాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పరీక్షా కేంద్రాల వద్దకు బస్సులు ఏర్పాటు చేయాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం ప్రహరి గోడల వద్ద సైతం భద్రతా ఏర్పాటు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పేపర్ లీకేజీ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ రమేష్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథాన్ని అందచేసిన మంత్రి ఎర్రబెల్లి



**కొడకండ్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కొడకండ్ల మండలకేంద్రంలో నూతన జీపీ భవనం, గ్రంథాలయశాఖ భవనం ప్రారంభానికి వచ్చిన సందర్భంగా జీపీకి వైకుంఠ రథం కావాలని మండల ప్రజలు కోరగా ఇస్తానని ఇచ్చిన మాట ప్రకారం సోమవారం పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో కొడకండ్ల జీపీకి వైకుంఠ రథాన్ని అందచేశారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావుకు మండల పార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుందూరు వెంకటేశ్వరరెడ్డి, అందె యాకన్న, ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, ఎంపీటీసీ కె.విజయలక్ష్మి అమరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, దేశగాని సతీష్ పాల్గొన్నారు.

# రుణమాఫీ ప్రతి రూపాయి రైతు చెతికందాలి

## వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రి హరీష్‌రావు



**హన్మకొండ, సెప్టెంబర్04, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ ప్రతి రూపాయి రైతు చెతికి అందాలన్నదే సిఎం కేసీఆర్ ముఖ్య ఉద్దేశ్యం అని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులకు రెండుసార్లు రుణమాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. ఇప్పటి వరకు 18.79లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ.9654కోట్లు ఆర్థికశాఖ విడుదల చేసిందని, సాంకేతిక కారణాల వల్ల 1.6లక్షల మందికి ఇంకా రుణమాఫీ జరుగలేదన్నారు. రుణమాఫీ సమస్యల పరిష్కారానికి బ్యాంకులు రాష్ట్రస్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. రుణమాఫి పొందిన రైతులకు బ్యాంకులు కొత్త రుణాలు మంజూరు చేయాలన్నారు. ఇప్పటి వరకు కొంతమందికే రుణాలు మంజూరు అయ్యాయని గణంకాలు చెబుతున్నాయని రుణమాఫి పొందిన వారందరికి రుణాలు మంజూరు చేయాలన్నారు. నేలాఖరులో మరోసారి సమీక్ష నిర్వహిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హన్మకొండ నుండి అడిషనల్ కలెక్టర్ మహేందర్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌కుమార్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తాం

## -పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ కార్యక్రమాన్ని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదులు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓ అధికారులకు ఆదేశించారు.